**రిపోర్టర్లు కావలెను**

కందనవోలు జాతీయ తెలుగు దినపత్రిక

సంచలన వార్తా కథనాలతో ముందుకు దూసుకుపోతున్న కందనవోలు జాతీయ తెలుగు దినపత్రిక నందు ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ రాష్ట్రాలలో బ్యూరో ఇన్‌చార్జిలు, జిల్లా స్టాఫ్ రిపోర్టర్లు, నియోజకవర్గ, మండల కేంద్రాలలో వార్తలను సేకరించుటకు మరియు ప్రకటనలను సేకరించుటకు రిపోర్టర్లు కావలెను. ఆసక్తి గల వారు క్రింది నెంబర్‌ను సంప్రదించగలరు.

Cell: 9866584957



వాయిస్ **కందనవోలు**

VOICE KANDANAVOLU NATIONAL TELUGU DAILY

జాతీయ తెలుగు దినపత్రిక





ANDHRA RRADESH : KURNOOL NANDYALA ,ANANTHAPURAM ,SATHYA SAI,YSR KADAPA ,ANNAMAYYA CHITTOOR, "TI.RUPATHI "GUNTUR "PALANADU "AMARAVATHI"KRISHNA "NTR DISTRICT "VISHAKAPATNAM "ASR MANYAM DISTRICT "ANAKAPALLI DISTRICT TELANGANA : MAHABOOB NAGAR, JOGULAMBA GADWALL DISTRICT,HYDERABAD RANGA REDDY DISTRICT

ప్రచురణ : కర్నూలు, తిరుపతి,గుంటూరు  బుధవారం 27-08-2025  సంపుటి : 07  సంచిక : 68  పేజీలు : 8  వెల : రూ 4-00






## ఆ పింఛన్ల కొనసాగింపుపై కీలక ఆదేశాలు..

అమరావతి: అర్హులైన వారందరి పింఛన్లు కొనసాగించాలని అధికారులను ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశించారు. రాష్ట్రంలో 18 వేల మందికి పెన్షన్ నిలిపేయడంపై ఏబీఎన్ ఆంధ్రజ్యోతిలో వరుస కథనాలు ప్రచురితమయ్యాయి. అర్హత ఉన్న పెన్షన్లను తొలగించేందుకు నోటీసులు ఇచ్చారని ఏబీఎన్ లో కథనాలు వెలువడ్డాయి. తమ పెన్షన్ నిలిపేశారంటూ పెద్దఎత్తున ఏబీఎన్‌కు బాధితులు ఫిర్యాదు చేశారు. వచ్చిన నోటీసులను కూడా ఏబీఎన్‌కు పంపించారు. దీనిపై ఏబీఎన్, ఆంధ్రజ్యోతిలో కథనాలు ప్రసారమయ్యాయి. 18 సంవత్సరాలలోపు పిల్లలకు వైకల్యం ఉంటే వారికి అధికారులు తాత్కాలిక దివ్యాంగుల సర్టిఫికేట్ ఇచ్చారు. 18 సంవత్సరాలలోపు శరీరంలో మార్పులు వస్తాయని.. అందువల్ల వారికి తాత్కాలిక సర్టిఫికెట్ ఇవ్వాలన్న కేంద్ర మార్గదర్శక సూత్రాల ప్రకారం తాత్కాలిక సర్టిపికేట్ ఇచ్చిన 18 వేల మందికి అధికారులు పెన్షన్లు నిలిపివేశారు. ఈ మేరకు వారికి నోటీసులు జారీ చేయడంతో దివ్యాంగులు గగ్గోలు పెట్టారు. ఏబీఎన్ కథనాలతో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు జోక్యం చేసుకున్నారు. తాత్కాలిక సర్టిఫికెట్లు ఉన్నవారందరికీ పెన్షన్లు కొనసాగించాలని ఆదేశాలు జారీ చేశారు. దీంతో అంతకముందు ఇచ్చిన నోటీసులను ఉపసంహరించుకున్నట్లు, పెన్షన్ కొనసాగిస్తున్నామంటూ దివ్యాంగులకు ఏపీ సెర్ప్ నుంచి మెజేస్‌లు వచ్చాయి. పెన్షన్ తొలగింపునకు నోటీసులు ఇచ్చిన 80 వేలమందిలోనూ అర్హులైన వారికి పెన్షన్లు ఇవ్వాలన్న ఏబీఎన్ ఆంధ్రజ్యోతి కథనాలతో సీఎం ఆదేశాలు జారీ చేశారు. క్షేత్రస్థాయిలో ఇంటింటికీ వెళ్లి స్వయంగా పరిశీలిస్తున్నామని, నిజంగా అర్హులైతే వారి పెన్షన్‌ను పునరుద్ధరిస్తున్నట్లు అధికారులు చెబుతున్నారు. దీంతో దివ్యాంగులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

# ఎలక్ట్రిక్ వాహనరంగంలోకి మారుతి




గాంధీనగర్,ఆగస్ట్26: భారత ప్రభుత్వం ఎలక్ట్రిక్ర్ వాహనాలకు అందిస్తున్న ప్రోత్సాహంతో అనేక కంపెనీలు భారత అవసరాలతో పాటు- విదేశాలకు ఎగుమతి చేసేందుకు ఎలక్ట్రిక్ కార్లు, ఈవీ స్కూటర్లను తయారు చేస్తున్నాయి. ఈ క్రమంలోనే మారుతీ సుజుకీ కంపెనీ తయారు చేసిన తొలి మేడిన్ ఇండియా ఎలక్ట్రిక్ర్ కారు విదేశాల్లోనే అమ్మకాలకు సిద్ధం అయ్యింది. దేశంలో విద్యుత్ వాహనాల వినియోగం క్రమంగా పెరుగుతోంది. ఈక్రమంలో ప్రధాని నరేంద్రమోదీ గుజరాత్‌లోని హన్సల్‌పుర్ మారుతీసుజుకీ మోటార్ ప్లాంట్‌లో రెండు కీలక ప్రాజెక్టులు ప్రారంభించారు. మారుతీ సుజుకీ తొలికారు ఇ-విటారా తో పాటు- హైబ్రిడ్ బ్యాటరీ ఎలక్ట్రోడ్స్ ఉత్పత్తి చేసే తొలి ప్లాంట్‌కు జెండా ఊపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ముఖ్యమంత్రి భూపేంద్ర పటేల్, జపాన్ రాయబారి కీచీ ఒనో పాల్గొన్నారు. భారత్ స్వావలంబన సాధించేందుకు చేస్తోన్న ప్రయత్నాలకు ఇది ప్రత్యేకమైన రోజు. ఇక్కడ ఉత్పత్తి కానున్న కార్లు 100 దేశాలకు ఎగుమతి కానున్నాయని ఈ కార్యక్రమానికి ముందు మోదీ ఎక్స్ వేదికగా స్పందించారు. ఇ-విటారా తొలికారు యూకేకు ఎగుమతి కానుంది. తొషిబా, డెన్సో, సుజుకీసంస్థల భాగస్వామ్యంతో ఆ ప్లాంట్‌లో హైబ్రిడ్ బ్యాటరీ ఎలక్ట్రోడ్స్ తయారుకానున్నాయి. దాంతో 80 శాతం బ్యాటరీ దేశీయంగా సిద్ధం కానుంది. ప్రముఖ కార్ల తయారీ కంపెనీ మారుతీ సుజుకీ

### తొలి ఇవి- విటారా ఉత్పత్తి ప్రారంభం
### వంద దేశాలకు ఎగుమతి లక్ష్యంగా ఉత్పత్తులు
### గుజరాత్ హన్సల్‌పూర్ ప్లాంట్‌లో ప్రారంభించిన మోడీ



తన తొలి విద్యుత్ కారు ఇ-విటారా జనవరిలో ఆవిష్కరించిన సంగతి తెలిసిందే. ఈ కారును 100కు పైగా దేశాలకు ఎగుమతి చేయాలని కంపెనీ లక్ష్యంగా పెట్టుకుంది. తద్వారా భారత్‌ను గ్లోబల్ ప్రొడక్షన్ హబ్‌గా తీర్చిదిద్దాలనుకుంటున్నట్లు సుజుకీ మోటార్ కార్పొరేషన్ ప్రెసిడెంట్ తొషిహిరో సుజుకీ అప్పుడు వెల్లడించారు. మారుతీ సుజుకీ ఇ-విటారా రెండు బ్యాటరీ ఆప్షన్లతో వస్తోంది. 49 కిలోవాట్ అవర్ బ్యాటరీతో వస్తున్న కారు 144 హెచ్‌పీ శక్తిని, 189 కప టార్క్‌ను ఉత్పత్తి చేస్తుంది. 61÷ఔర బ్యాటరీ 174 బీహెచ్‌పీని 189 కప టార్క్‌ను విడుదల చేస్తుందని తెలుస్తోంది. అతిపెద్ద బ్యాటరీ వేరియంట్ 500 కిలోమీటర్లకు పైగా రేంజ్ ఇస్తుందని కంపెనీ ప్రదర్శించిన వీడియోలో పేర్కొంది. భారత్‌లో ఇ-విటారా తయారీకి రూ.2,100 కోట్లు- వెచ్చించినట్లు- మారుతీ సుజుకీ ఇండియా మేనేజింగ్ డైరెక్టర్ సీఈఓ హిసాషి టకేయుచి గతంలో తెలిపారు. మారుతీ సుజుకీ ఈవీలు కొనుగోలు చేసేవారికి స్మార్ట్ హోమ్ ఛార్జర్, ఇన్‌స్టలేషన్ సపోర్ట్‌ను అందించనున్నట్లు- తెలిపారు. తొలిదశలో 100 ప్రధాన నగరాల్లో ఫాస్ట్ ఛార్జింగ్ సదుపాయాలను అందించనున్నట్లు- వివరించారు. ప్రతి 5-10 కిలోమీటర్లకు మారుతీ సుజుకీ ఛార్జింగ్ పాయింట్లను అందుబాటు-లోకి తేనున్నట్లు- చెప్పారు.




### అల్పపీడనం ఎఫెక్ట్.. తెలుగు రాష్ట్రాల్లో భారీ వర్షాలు..




అమరావతి, ఆగస్టు26 : వాయువ్య బంగాళాఖాతంలో ఒడిశా, పశ్చిమ బెంగాల్ తీరాల వెంబడి అల్పపీడనం ఏర్పడిందని.. ఇది రాబోయే రెండు రోజుల్లో పశ్చిమ వాయువ్య దిశగా కదిలి మరింత బలపడే అవకాశం ఉందని ఆంధ్రప్రదేశ్ విపత్తుల నిర్వహణ సంస్థ అధికారులు తెలిపారు. దీని ప్రభావంతో రాష్ట్రంలోని శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్నం, అనకాపల్లి జిల్లాల్లో భారీ నుంచి అతిభారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వెల్లడించారు. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ఏపీ విపత్తుల నిర్వహణ సంస్థ అధికారులు సూచించారు .మరోవైపు.. తెలంగాణ రాష్ట్రంలో రాగల మూడు రోజుల పాటు భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ శాఖ అధికారులు తెలిపారు. వాయువ్య బంగాళాఖాతం, దాని పరిసరాల్లో ఒడిశా వెస్ట్ బెంగాల్ తీరాలకు సమీపంలో ఉపరితల ఆవర్తనం కొనసాగిందని.. దీని ప్రభావంతో ఉదయం అదే ప్రాంతంలో ఒక అల్పపీడన ప్రాంతం ఏర్పడిందని హైదరాబాద్ వాతావరణ శాఖ అధికారులు వెల్లడించారు. దీనికి అనుబంధంగా ఉన్న ఉపరితల చక్రవాత ఆవర్తనం సగటు సముద్ర మట్టం నుంచి 7.6 కిలోమీటర్ల ఎత్తువరకు కొనసాగుతూ.. ఎత్తు పెరిగే కొద్ది నైరుతి దిక్కుకు వాలి ఉందని తెలిపారు. ఈ అల్పపీడనం రాగల రెండు రోజుల్లో వాయువ్యదిశలో కదిలి మరింత బలపడే అవకాశం ఉందని చెప్పుకొచ్చారు. రుతుపవన ద్రోణి ఈరోజు గంగానగర్, శిరసా, ఆగ్రా, బండ, సిద్ధి, సంబల్పూర్, వాయువ్య బంగాళాఖాతం ప్రాంతంలో ఉన్న అల్పపీడన ప్రాంతం కేంద్రం, ఆ తర్వాత తూర్పు ఆగ్నేయ దిశలో తూర్పు, మధ్య బంగాళాఖాతం వరకు సగటు సముద్రం మట్టం నుంచి 1.5 కిలోమీటర్ల ఎత్తులో కొనసాగుతోందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం అధికారులు తెలిపారు.తెలంగాణ రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లో తేలికపాటి నుంచి మోస్తారు వర్షాలు చాలా చోట్ల కురిసే అవకాశం ఉందని తెలిపారు. రేపు(బుధవారం), ఎల్లుండి(గురువారం) రాష్ట్రంలోని చాలా జిల్లాల్లో తేలికపాటి నుంచి మోస్తారు వర్షాలు అక్కడక్కడ కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం అధికారులు వెల్లడించారు.ఈరోజు(మంగళవారం) రాష్ట్రంలోని కొన్ని జిల్లాల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు అక్కడక్కడ కురిసే అవకాశం ఉందని వివరించారు. రేపు, ఎల్లుండి రాష్ట్రంలోని కొన్ని జిల్లాల్లో భారీ వర్షాలు అక్కడక్కడ కురిసే అవకాశం ఉందని చెప్పుకొచ్చారు. ఈరోజు, రేపు, ఎల్లుండి రాష్ట్రంలోని చాలా జిల్లాల్లో ఉరుములు, మెరుపులు గంటకు 30 నుంచి 40 కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులతో కూడిన వర్షాలు అక్కడక్కడ కురిసే అవకాశం ఉందని వెల్లడించారు. రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లో గంటకు 30 నుంచి 40 కిలోమీటర్ల వేగంతో ఈదురు గాలులు వీచే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం అధికారులు పేర్కొన్నారు.

## ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి అభివృద్ధి కి ప్రత్యేక కృషి చేస్తున్నా..మంత్రి టి.జి. భరత్

### 6.74 కోట్ల రూపాయల విలువైన (128 స్లైస్) సిటీ స్కాన్ ను ప్రారంభించిన రాష్ట్ర మంత్రి వర్యులు టి.జి.భరత్





కందనవోలు కర్నూలు, ప్రభుత్వ సర్వజన ఆసుపత్రికి అన్ని కార్పొరేట్ సౌకర్యాలు కల్పించేందుకు అన్ని విధాల కృషి చేస్తున్నామని పరిశ్రమలు,వాణిజ్యం మరియు ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టి. జి. భరత్ పేర్కొన్నారు. మంగళవారం సాయంకాలం ప్రభుత్వ సర్వజన ఆస్పత్రిలో 6.74 కోట్ల రూపాయల విలువగల 128 స్లైస్ డబుల్ సిటీ స్కానింగ్ మిషన్ ను పరిశ్రమలు, వాణిజ్యం మరియు ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టి.జి. భరత్ పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరిత రెడ్డి తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి టి.జి. భరత్ మాట్లాడుతూ... మొదటినుంచి నా ధ్యేయం నియోజకవర్గ అభివృద్ధి మరియు ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి అభివృద్ధి అని తెలుపుతూ ఉంటాను. అందులో భాగంగా కర్నూలు సర్వజన ఆసుపత్రిని కార్పొరేట్ స్థాయికి తీసుకుని వెళ్లే దానికి అన్ని విధాల కృషి చేస్తున్నానని తెలియజేశారు. ఇప్పుడు పవర్ గ్రిడ్ కార్పొరేషన్ వారి సి ఎస్ ఆర్ ఫండ్స్ ద్వారా 6.74 కోట్ల రూపాయల విలువైన 128 స్లైస్ డబల్ సి టి స్కాన్ ను ఏర్పాటు చేయించడం జరిగిందని,ఇటువంటి సేవలు కేవలం హైదరాబాదు, బొంబాయి వంటి మహా నగరాలలోనే అందుబాటులో ఉందని తెలిపారు. లక్షల సంఖ్యలో వైద్యం కోసం వచ్చే ఆసుపత్రులను నడపడం అంత సులభం కాదని ఇక్కడ ఉన్న డాక్టర్లు, సిబ్బంది బాగా కృషి చేస్తున్నారని మంత్రి తెలిపారు. ప్రభుత్వ జనరల్ ఆసుపత్రికి సౌకర్యాలు కల్పించడంలోనూ, భవనాలు నిర్మించడంలోనూ, క్రొత్త పరికరాలు తీసుకుని రావడంలోనూ నేను ఎల్లప్పుడూ కృషి చేస్తూనే ఉంటానని మంత్రి తెలియజేశారు. ఆసుపత్రి అభివృద్ధిపై అధికారులతో ఎల్లప్పుడూ చర్చలు సాగిస్తూ ఉంటానని తెలియజేశారు. రాష్ట్రమంతటా ప్రభుత్వ ఆసుపత్రులకు ఆక్సిజన్ సరఫరా 38 రూపాయలు క్యూబిక్ మీటర్ చొప్పున సరఫరా చేస్తున్నారని అదే విధంగా కర్నూలు జనరల్ ఆసుపత్రికి కూడా సరఫరా చేస్తున్నారని ఈ విషయంపై నేను ఫిర్యాదు చేయడం జరిగిందని తెలిపారు. నా సొంత ఆసుపత్రికి కేవలం 12 రూపాయలు చొప్పున ఆక్సిజన్ సరఫరా జరుగుతున్నదని తెలిపారు. కావున వెంటనే కాంట్రాక్ట్ రద్దు చేయటము లేదా సరఫరా ధరను తగ్గించడం జరిగే లాగా ప్రభుత్వ ధనము పొదుపు చేసేలాగా కృషి చేస్తున్నామని తెలిపారు. కోట్ల రూపాయల ధనము అధికంగా చెల్లించడం మంచిది కాదని తెలిపారు. ప్రజల కొరకు ఇంత మంచి ఉపకరణాన్ని అందించిన పవర్ గ్రిడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా సంస్థకు మంత్రి ధన్యవాదాలు తెలియజేశారు. ఈ సందర్భంగా పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరిత రెడ్డి మాట్లాడుతూ... ఈ సిటీ స్కానింగ్ వలన మన రాష్ట్రంలోని ఏడు జిల్లాల ప్రజలకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని తెలిపారు. ఇతర సీటి స్కానింగ్ లలో రోగి దాదాపు అరగంట సమయం వెచ్చించే అవసరం ఉంటుందని కానీ దీని ద్వారా కేవలం ఐదు నిమిషాలలో మంచి క్వాలిటీతో పరీక్ష పూర్తవుతుందని తెలియజేశారు. దక్షిణ భారతదేశంలోనే మొదటగా కర్నూలు ప్రభుత్వ ఆసుపత్రికి ఈ స్కానింగ్ ను అందించిన పవర్ గ్రిడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా వారికి ఎమ్మెల్యే ధన్యవాదాలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆసుపత్రి సూపరిండెంట్ డాక్టర్ వెంకటేశ్వర్లు, పవర్ గ్రిడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా డీజీఎం శ్రీనివాసమూర్తి,పి. ఆర్.ఓ శ్రీకాంత్ ఈ స్కానింగ్ మిషన్ యొక్క విశిష్టతలను తెలియజేశారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ఆసుపత్రి సూపరిండెంట్ డాక్టర్ వెంకటేశ్వర్లు,మెడికల్ కాలేజ్ ప్రిన్సిపాల్ డాక్టర్ చిట్టి నరసమ్మ, పవర్ గ్రిడ్ కార్పొరేషన్ డీజీఎం శ్రీనివాస్ మూర్తి, పి.ఆర్.ఓ శ్రీకాంత్, హాస్పిటల్ అడ్మినిస్ట్రేటర్ సింధు సుబ్రహ్మణ్యం మరియు ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

## లిక్కర్ స్కామ్‌లో నిందితులకు మళ్లీ రిమాండ్ పొడిగింపు

విజయవాడ, ఆగస్టు 26: మద్యం కుంభకోణం కేసులో నిందితులకు రిమాండ్ల పర్వం కొనసాగుతోంది. ఈ కేసులో 12 మంది నిందితులకు సెప్టెంబర్ 3వ తేదీ వరకు ఏసీబీ కోర్టు రిమాండ్ పొడిగించింది. ఈ మేరకు ఏసీబీ కోర్టు మంగళవారం ఆదేశాలు జారీ చేసింది. రిమాండ్ పొడిగించిన నేపథ్యంలో 12 మంది నిందితులను వివిధ జైళ్లకు పోలీసులు తరలిస్తున్నారు. ఈ కేసులో వైసీపీ ఎంపీ పి.మిథున్ రెడ్డిని రాజమండ్రి సెంట్రల్ జైలుకు పోలీసులు తరలించారు. మిగిలిన 9 మంది నిందితులను విజయవాడ జైలుకు... అలాగే మరో ఇద్దరు నిందితులను గుంటూరు జైలుకు పోలీసులు తరలించారు.మరోవైపు ఈ కేసులో కీలక ఆరోపణలు ఎదుర్కొంటున్న నిందితుడు రాజ్ కసిరెడ్డి మాట్లాడుతూ.. తనపై నమోదైన కేసును ఆయన ఖండించారు. కస్టోడియల్ విచారణ అని సిట్ తనను అరెస్ట్ చేసిందని ఆరోపించారు. లిక్కర్ స్కామ్‌లో తన పాత్ర ఎక్కడా లేదని పేర్కొన్నారు. తన తప్పు ఎక్కడా లేకపోయినా.. ఆధారాలు సృష్టించారని రాజ్ కసిరెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో కానీ.. ప్రస్తుతం కానీ ఇప్పటి వరకు తనపై ఒక్క కేసు కూడా లేదని గుర్తు చేశారు. ఈ ఒక్క లిక్కర్ కేసులో తప్ప ఇప్పటివరకు తాను మరో కేసులో అరెస్ట్ కాలేదన్నారు.అయితే హైదరాబాద్, శంషాబాద్‌లోని విల్లాలో లభ్యమైన రూ.కోట్లు తనవైతే.. వాటిపై తన వేలి ముద్రలు ఉంటాయని వివరించారు. అయినా అంత సొమ్ము ఒకే వ్యక్తి వద్ద ఉంటుందా? అంటూ సందేహం వ్యక్తం చేశారు. ఈ మద్యం కుంభకోణంలో సిట్ విచారించిన 300 మందిలో ఏ ఒక్కరూ తనకు తెలియదన్నారు. ఈ 300 మందిలో ఒక ఐదుగురిని విచారించి.. వారికి తాను తెలుసేమో మీరే అడగండని తెలిపారు. ఈ కేసులో చాలా మంది పేర్లు తాను తొలిసారిగా వింటునానని రాజ్ కసిరెడ్డి తెలిపారు.

కందనవోలు



## మండల సర్వసభ్య సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీడీవో కవిత రెడ్డి





కందనవోలు పత్తికొండ: స్థానిక పత్తికొండ పట్టణంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయం నందు సర్పంచ్ అధ్యక్షత సర్వసభ్య సమావేశం నిర్వహించారు ఈ కార్యక్రమానికి సర్పంచ్ హాజరై మాట్లాడుతూ అధికారుల అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టాలని ఆదేశించారు, మురికి కాలువలు, డ్రైనేజ్ పనులు పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు, ఈ సందర్భంగా ఎంపీడీవో కవితా రెడ్డి మాట్లాడుతూ గ్రామపంచాయతీలో అభివృద్ధి కోసం కృషి చేయాలని సర్పంచ్లు, పంచాయతీ కార్యదర్శులను కోరడమైనది, సమస్యలుంటే మా దృష్టికి తీసుకొస్తే జిల్లా అధికారులకు జరుగుతుందని తెలిపారు ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎంపీడీవో నరసింహులు, పంచాయతీ కార్యదర్శులు, ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు

## వినాయక చవితిని మూడు రోజులు జరుపుకోవాలని:- ఎస్.ఐ చిరంజీవి




కందనవోలు గూడూరు: జిల్లా ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు గూడూరు పట్టణంలో వినాయక చవితి పండుగను మూడు రోజులపాటు జరుపుకోవాలని మంగళవారం ఎస్సై చిరంజీవి సూచించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గూడూరు పట్టణంలో గతంలో వినాయక చవితి పండుగను నిర్వాహకులు మూడు రోజులపాటు జరుపుకునే వారన్నారు. ఈ ఏడాది వినాయక పండుగ సంబరాలను ఐదు రోజులపాటు జరుపుకుంటామని నిర్వాకులు తన దృష్టికి తీసుకొని వచ్చారన్నారు. అయితే ఆదోనిలో వినాయక విగ్రహాల నిమజ్జనం కార్యక్రమాన్ని ఐదు రోజులకు జరుపుతున్నందున పోలీసులు బందోబస్తును జిల్లా ఎస్పీ గారు ఎక్కువగా పంపుతున్నందున గూడూరులో జరిగే వినాయక నిమజ్జనానికి భద్రత సిబ్బందిని ఏర్పాటు చేయడంలో ఇబ్బంది ఏర్పడుతుందని కావున వినాయక కమిటీ నిర్వాహకులు , పోలీసు సిబ్బందికి సహకరించి మూడు రోజులపాటు వినాయక ఉత్సవాలను జరుపుకోవాలన్నారు. వినాయక నిమజ్జనానికి ఎలాంటి ఆటంకాలు లేకుండా ప్రశాంతంగా జరిగేందుకు అవసరమైన పోలీసు సిబ్బందిని జిల్లా అధికారులు ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. కావున వినాయక మండపాల కమిటీ నిర్వాహకులు, ప్రజలు పోలీసులకు సహకరించి మూడు రోజులపాటు ఉత్సవాలను జరుపుకునే విధంగా దృష్టి పెట్టాలని ఆయన కోరారు.

## వైసీపీ నాయకులు దేవపాల్ మృతి పట్ల కె ఆర్ రామకోటేశ్వర్ రెడ్డి సంతాపం తెలిపారు



నందవరం న్యూస్ కందనవోలు:నందవరం మండలంలోని హాలహర్వి గ్రామానికి చెందిన వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మిగనూరు నియోజకవర్గ ఎస్సి సెల్ అధ్యక్షులు శాంతిరాజు ,వైసీపీ నాయకులు దేవపాల్ అనారోగ్యంతో మంగళవారం తుదిశ్వాస విడిచారు. ఆయన మరణవార్త తెలిసిన వెంటనే హాలహర్వి మాజీ సర్పంచ్,మండల వైసీపీ సీనియర్ నాయకులు కె.ఆర్. రామకోటేశ్వర్ రెడ్డి గ్రామానికి వెళ్లి దేవపాల్ పార్థివదేహానికి పూలమాలలు సమర్పించి నివాళులు అర్పించారు.తరువాత ఆయన, ఎమ్మిగనూరు నియోజకవర్గ వైసీపీ ఎస్సీ సెల్ అధ్యక్షులు శాంతిరాజు తో కలిసి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ దుఃఖసమయంలో తాము, వైసీపీ కుటుంబానికి ఎల్లప్పుడూ అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. అంతేకాక మట్టి ఖర్చుల కోసం రూ.10,000/- నగదు అందజేశారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ తిమ్మప్ప,బజారి,జయరాజు, జయ్యన్న, కౌలుట్లయ్య,ప్రతాప్, హనుకు, ఆనంద్, హెజ్రియా, వెంకటస్వామి, దస్తగిరి తదితర గ్రామ నాయకులు పాల్గొని దేవపాల్ కుటుంబానికి సంతాపం తెలిపారు ఈ కార్యక్రమంలో గ్రామ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# నూతనంగా నిర్మించిన ఆరోగ్య కేంద్ర భవనాన్ని ప్రారంభించాలి.



కనీదనవోలు న్యూస్ ఆలూరు..భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో ఆలూరు లోని ప్రభుత్వ హాస్పిటల్ ముందు నూతనంగా నిర్మించిన సామాజిక ఆరోగ్య కేంద్ర భవనాన్ని ప్రారంభించాలని. ధర్నా నిర్వహించడం జరిగింది.కార్యక్రమానికి డివైఎఫ్ఐ ప్రాంతీయ అధ్యక్షులు గోవర్ధన్ అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి డివైఎఫ్ఐ ఆలూరు ప్రాంతీయ కన్వీనర్ మైన మాట్లాడుతూ ఆలూరు నియోజకవర్గం కేంద్రంలో రోగుల సౌకర్యార్థం కొరకు సుమారు రూ. కోటి వెచ్చించి సామాజిక ఆరోగ్య కేంద్రం నాడు-నేడు కింద భవనం నిర్మించారు. భవన నిర్మాణం పూర్తై మూడేళ్లు గడుస్తోంది రూ. లక్షలు వెచ్చించి ఎక్స్రే యంత్రం కూడా సమకూర్చారు. అయినా నేటికీ నూతన సామాజిక ఆరోగ్య కేంద్ర భవనాన్ని ప్రారంభించకపోవడం చాలా సిగ్గుచేటు ఈ ఆరోగ్య కేంద్రం ప్రజలకు అందుబాటులోకి తీసుకురాకపోవడం వల్ల ప్రజలు




ఇబ్బందులు పడుతున్నారు. ఇప్పటికైనా స్పందించి అధునాతనంగా నిర్మించిన సామాజిక ఆరోగ్య కేంద్ర భవనం ప్రారంభించి ప్రజలకు వైద్య ఆరోగ్య సేవలు అందించాలని. అదేవిధంగా వైద్య సిబ్బంది కొరత ఉండడంవల్ల అనారోగ్యాలతో వచ్చినటువంటి రోగులు అవస్థలు పడుతున్నారు. కనుక వైద్య సిబ్బందిని నియమించాలని డిమాండ్ చేశారు. అనంతరం ఆలూరు ప్రభుత్వ హాస్పిటల్ వైద్యాధికారి వినతిపత్రం అందజేయడం చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు కేపీ నారాయణస్వామి సిఐటి మండల నాయకులు కృష్ణ మద్దతు తెలిపారు. ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ మండల ఉపాధ్యక్షుడు విటల్, ఉల్లిగప్ప,రంగనాథ్,మణి,శివరాజు,మేఘశ్యామ్ ఎస్ఎఫ్ఐ మండల కార్యదర్శి లక్ష్మీనారాయణ, అధ్యక్షులు అధ్యక్షులు బసవరాజు, నాయకులు సురేష్ వర్మ, తదితరులు పాల్గొన్నారు..

## అదృష్టం ఉంటే ఐశ్వర్యవంతులవుతారు కానీ మనసుంటే మదర్ తెరిసా కావచ్చు:- రాయలసీమ శకుంతల,

కందనవోలు న్యూస్ కర్నూలు :- దేశానికి మదర్ తెరిసా చేసిన సేవలు అమోఘమని ఆమె అనాధలకు కుష్టి రోగులకు చేసిన సేవలు మరువలేనివని రాయలసీమ మహిళా సంఘ్ వ్యవస్థాపక అధ్యక్షురాలు, జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి, రాయలసీమ శకుంతల అన్నారు. మదర్ తెరిసా జయంతిని పురస్కరించుకొని మంగళవారం అశోక్ నగర్ దగ్గర ఉన్న పట్టణ నిరాశ్రయ వసతి గృహంలో ఆమె చిత్రపటానికి పూలమాల వేసి నిరాశ్రయులకు రాయలసీమ శకుంతల చీరలు పంపిణీ చేసి తన సేవా గుణాన్ని చాటుకున్నారు. అనంతరం రాయలసీమ శకుంతల మాట్లాడుతూ మదర్ తెరిసా 1910 వ సంవత్సరము ఆగస్టు 26న యుగోస్లేవియా దేశంలో జన్మించిందన్నారు. ఆమె చిన్నతనంలోనే సేవా గుణం అలవర్చుకొని పేదలకు సేవ చేయాలని ఉన్నత ఆశయంతో



కలకత్తా మురికి వాడల నుండి కుష్టి రోగులకు సేవ చేయడం ప్రారంభించారు. ఆమె పాట్నా వెళ్లి అక్కడ కుష్టి రోగులకు కట్లు కట్టడం,ఇంజక్షన్ చేయడం నేర్చుకున్నారు. ప్రార్థించే పెదవుల కన్నా సాయం చేసే చేతులు మిన్న అనే నినాదంతో ఆమె తన జీవితాన్ని పేదలకు అంకితం చేసిన మహోన్నతమైన వ్యక్తి అని తెరిసా సేవలను శకుంతల కొనియాడారు. ఆమె స్ఫూర్తితో ప్రతి ఒక్కరూ సేవా దృక్పథం అలవర్చుకోవాలని ఆమె సూచించారు. అదృష్టం ఉంటే ఐశ్వర్యవంతులవుతారు కానీ మనసుంటే మదర్ తెరిసాలు కావచ్చు అన్ని ఆమె అన్నారు. 1997 లో కన్నుమూశారని అయినప్పటికీ ఆమె చేసిన సేవలు ప్రతి ఒక్కరి హృదయంలో స్థిరస్థాయిగా నిలిచిపోయాయని శకుంతలఅన్నారు. ఆమెను స్మరిస్తూ సమాజం మానవత్వతో ప్రజలకు కొంతవరకైనా సేవ చేసినప్పుడే నిజమైన నివాళులు అర్పించిన వాళ్లమవుతామని ఆమె పేర్కొన్నారు. కార్యక్రమంలో వసతి గృహంలోని నిరాశ్రయులు పాల్గొన్నారు.

# టిడిపి నేత నారాయణ రెడ్డి ఔదార్యం..

**జడ్పీ ఉన్నత పాఠశాలకు 4 ఎకరాల భూమి విరాళం..**

**అభినందించిన విద్యాశాఖ అధికార్లు,గ్రామస్థులు..**



కందనవోలు న్యూస్.ఆలూరు: పుట్టి పెరిగిన స్వంత గ్రామానికి మేలు చేయాలనే ఉద్దేశంతో గ్రామం లో జడ్పీ ఉన్నత పాఠశాల భవన నిర్మాణం కోసం టిడిపి సీనియర్ నాయకుడు,తెలుగు రైతుసంఘం రాష్ట్ర కార్యదర్శి సి.నారాయణ రెడ్డి తన స్వంత 4 ఎకరాల భూమిను విరాళంగా ఇస్తున్నట్లు ప్రకటించారు. ఈ సందర్భంగా సమగ్ర శిక్ష ప్రాజెక్ట్ డిఈఈ విష్ణు వర్ధన్ రెడ్డి, ఆలూరు ఎం ఈ ఓ -2 చిరంజీవి రెడ్డి లు స్థలాన్ని పరిశీలించారు. త్వరలోనే స్థలాన్ని స్కూల్ పేరు మీదుగా రిజిస్టర్ చేసి విద్యాశాఖ అధికార్లకు అప్పగిస్తామని నారాయణ రెడ్డి తెలిపారు..గ్రామంలో హై స్కూల్ లేకపోవడం వల్ల పక్క గ్రామాలకు ఆడపిల్లలు వెళ్లాలంటే ఇబ్బందిగా అవుతుందని తెలిసి పిల్లల



చదువులు మధ్యలోనే ఆపేస్తున్నారని అందుకే అది తెలుసుకొని పిల్లలు చదువు మధ్యలోనే ఆపకూడదని తన వంతుగా విద్య అభివృద్ధికి కృషి చేసేందుకు స్థలాని విరాళంగా ఇస్తున్నట్లు తెలిపారు..ముఖ్యమంత్రి చంద్రబాబు సూచన మేరకు పి 4 కార్యక్రమం లో బాగంగా అనాధ వృద్ధురాలిని దత్తత తీసుకుని ఆలనా పాలన చూస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా విద్య శాఖ అధికారులు , గ్రామ సర్పంచ్ సుధాకర్ రెడ్డి, ప్రజలు ఆయనను అభినందించారు..

## వినాయక చవితి శుభాకాంక్షలు తెలిపిన జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా



కందనవోలు కలెక్టరేట్ ప్రతినిధి:కర్నూలు జిల్లా ప్రజలకు కలెక్టర్ పి.రంజిత్ బాషా వినాయక చవితి శుభాకాంక్షలు తెలిపారు గణనాథుని కృపతో జిల్లా అభివృద్ధితో పాటు ప్రజలంతా సంతోషంగా ఉండాలని, వినాయకుడి ఆశీస్సులతో ప్రజలకు మంచి జరగాలని, చేపట్టే ప్రతి పనిలో విజయం చేకూరాలని కలెక్టర్ ఆకాంక్షించారు పర్యావరణాన్ని పరిరక్షించాల్సిన బాధ్యత మనందరిపై ఉందని, మట్టి వినాయకుని విగ్రహాలతో పూజలు జరుపుకుని, సంతోషంతో పండుగ చేసుకోవాలని ఈ సందర్భంగా కలెక్టర్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు

## ప్రభుత్వంపై గర్జించిన దివ్యాంగులు




కందనవోలు కర్నూల్ కలెక్టరేట్ వద్ద వైఎస్ఆర్సిపి దివ్యంగుల విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జెట్టి ప్రభుదాస్ ఆధ్వర్యంలో తేది -26-08-2025 సోమవారం ఉదయం కర్నూలు జిల్లా కలెక్టర్ ఆఫీస్ ముందు కర్నూలు జిల్లాలోని దివ్యాంగుల నినాదములతో దివ్యాంగులకు జరిగిన అన్యాయమును ప్రశ్నించి ప్రభుత్వంపై ఒత్తిడి చేసిన దివ్యాంగులు రాష్ట్ర ప్రభుత్వం అబద్ధపు హామీలతో ప్రజలను తప్పుదోవ పట్టించి ప్రభుత్వం ఏర్పాటు చేసిన తర్వాత సంక్షేమమును పక్కదోవ పట్టించి అభివృద్ధికి తోడ్పడటానికి బదులు దివ్యాంగుల జీవితాలతో ఆటాడుకుంటుంది పర్సెంటేజీలు తగ్గించి పెన్షన్లు తీసివేసిన కూటమి ప్రభుత్వానికి అల్టిమేటం జారీ చేశారు ఇకనైనా రాష్ట్ర ప్రభుత్వం మేల్కొని ఏ ఆధారం లేని వికలాంగుల భోజన మృతి కేవలము పెన్షన్ పై ఆధారపడి బ్రతుకుతున్న వికలాంగులను ఏ విధంగా బాధ పెట్టడం వారి హక్కులను కాలరాయడమే రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమమే మాత్రమే అబద్ధపు హామీలతో అభివృద్ధిని గాలికి వదిలేసి వికలాంగుల జీవితాలతో ఆడుకోవడం అంత మంచిది కాదు అని వికలాంగుల అందరూ కలిసి మూకుమ్మడిగా తొలగించిన పెన్షన్ పెన్షన్లు పునరుద్ధరించాలని తగ్గించినపర్సంటేజీ పెంచాలని కోరారు, ఈ విధానం ఇలాగే కొనసాగితే రాష్ట్రవ్యాప్త బందుకు పిలుపునిచ్చి ఎమ్మెల్యేలు మంత్రులు ఇళ్లను ముట్టడించి మా హక్కుల సాధనకై పోరాటం కొనసాగిస్తామని ఆంధ్ర ప్రదేశ్ వైఎస్ఆర్సిపి జనరల్ సెక్రెటరీ జెట్టి ప్రభుదాసు దివ్యాంగుల విభాగం కోరారు వికలాంగుల సింహగర్జనతో కర్నూల్ కలెక్టరేట్ అటుడికి పోయింది. 2014 -2019 మధ్యకాలంలో తెలుగుదేశం హమాయంలో ఇచ్చినటువంటి పెన్షన్లను అనేక మంది వికలాంగుల పర్సెంటేజీలు తగ్గించి పెన్షన్లు తొలగించారన్నారు, మీ ప్రభుత్వ హామాయంలో మీరు ఇచ్చిన సర్టిఫికెట్స్ ఈరోజు తీసివేయడం తగ్గించడం అమానుషమనిఅన్నారు, కర్నూలు జిల్లా వైఎస్ఆర్సిపి దివ్యాంగుల విభాగం జిల్లా అధ్యక్షుడు రామాంజనేయులు తెలియజేశారు ఈ కార్యక్రమంలో జిల్లా నలుమూలల నుంచి వచ్చినటువంటి దివ్యాంగులు నియోజకవర్గ నాయకులు మండల నాయకులు పెన్షన్లు కోల్పోయిన దివ్యాంగులు తదితరులు పాల్గొన్నారు.

## వినాయక చవితి శుభాకాంక్షలు మంత్రి టీజీ భరత్

కందనవోలు కలెక్టరేట్ ప్రతినిధి:కర్నూలు జిల్లా ప్రజలకు రాష్ట్ర పరిశ్రమలు వాణిజ్యం ఫుడ్ ప్రాసెసింగ్ శాఖా మంత్రి టీజీ భరత్ వినాయక చవితి శుభాకాంక్షలు తెలియచేశారు విఘ్నాలను తొలగించే విఘ్నేశ్వరుడి ఆశీస్సులతో రాష్ట్రాభివృద్ధి తో పాటు ప్రజలందరి జీవితాల్లో శాంతి, ఐశ్వర్యం, ఆనందం నిండాలని కోరుకుంటున్నానన్నారు. గణనాథుడి దయతో ప్రతి కుటుంబం సుఖసంతోషాలతో ఉండాలన్నారు పర్యావరణహిత గణేష్ విగ్రహాలను ప్రతిష్టించి, పండుగను సంతోషంగా, ఆనందంగా జరుపుకోవాలని మంత్రి ఆకాక్షించారు



కందనవోలు
బుధవారం 27-08-2025

# ఎలక్ట్రానిక్ వ్యర్థాలతో జాగ్రత్తగా ఉండాలి




(L-R) Ms Shreya Khandelia Rawat, Executive Vice President, Hulladek Recycling and Ms Sudha Kuruba, Environmental Engineer, Andhra Pradesh Pollution Control Board, Kadapa Regional Office at the e-waste awareness drive held to promote sustainable practices in handling electronic waste, today at Kadapa.

కందనవోలు కడప, ఆగస్టు ఎలక్ట్రానిక్ వ్యర్థాలతో జాగ్రత్తగా ఉండాలని ఏపీ కాలుష్య నియంత్రణ మండలి, కడప ప్రాంతీయ కార్యాలయం పర్యావరణ ఇంజనీర్ సుధ కురుబా తెలిపారు. హుల్లాడెక్ రీసైక్లింగ్, ఆంధ్రప్రదేశ్ కాలుష్య నియంత్రణ మండలితో కలిసి హోటల్ మానస ఇన్, యర్రముక్కపల్లి, కడపలో ఎలక్ట్రానిక్ వ్యర్థాల (ఈ–వేస్ట్) నిర్వహణపై

## వ్యర్థాల నిర్వహణతో పర్యావరణ పరిరక్షణ

అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వ్యర్థాల నిర్వహణతోనే పర్యావరణ పరిరక్షణ సాధ్యమన్నారు. ఎలక్ట్రానిక్ వ్యర్థాలను సరిగ్గా పారవేసే బాధ్యతను ప్రతి ఒక్కరూ తీసుకోవాలని కోరారు. ముందుగా ధృవీకరించిన రీసైక్లర్లను గుర్తించాలన్నారు. వారి ద్వారా వ్యర్థాలను సక్రమంగా చానలైజ్ చేయాలన్నారు. రీసైక్లర్లు, పరిశ్రమలు, గృహాలు కలిసి పని చేసినప్పుడే స్థిరమైన వ్యర్థ నిర్వహణ వ్యవస్థను నిర్మించగలమని తెలిపారు. ఈ సందర్భంగా హుల్లాదేక్ రీసైక్లింగ్ ఎగ్జిక్యూటివ్ వైస్ ప్రెసిడెంట్ శ్రేయ ఖండేలియా రావత్ మాట్లాడుతూ పర్యావరణాన్ని పరిరక్షించేందుకు బాధ్యతాయుతమైన ఈ–వేస్ట్ నిర్వాహణ పద్ధతులను అవలంబించాల్సిన అవసరం ఉందన్నారు. వాడిన ఎలక్ట్రానిక్ పరికరాలను సరిగా నిర్వహించకపోతే అవి పర్యావరణాన్ని ధ్వంసం చేయడమే కాకుండా, వాటిలో ఉండే విషపదార్థాలు తీవ్రమైన అనారోగ్య సమస్యలను కలిగిస్తాయని తెలిపారు. సమర్థవంతమైన ఈ–వేస్ట్ నిర్వహణ కోసం వ్యక్తులు, పరిశ్రమలు, సంస్థలు కలిసి పని చేయాలన్నారు. అవగాహన, సేకరణ, రీసైక్లింగ్ ఈ మూడు సమన్వయంతో జరిగితేనే పర్యావరణ పరిరక్షణ సాధించగలమన్నారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ ఇండస్ట్రియల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ కార్పొరేషన్‌కి చెందిన శ్రీనివాసన్ మూర్తి, జిల్లా పరిశ్రమల కేంద్రం జనరల్ మేనేజర్ చంద్ బాషా తదితరులు పాల్గొన్నారు. హుల్లాడెక్ రీసైక్లింగ్ గురించిహుల్లాడెక్ రీసైక్లింగ్ ప్రైవేట్ లిమిటెడ్ 2015లో స్థాపించబడింది. దేశంలోని టాప్ ఫైవ్ పీఆర్ఓ (ప్రొడ్యూసర్ రెస్పాన్సిబిలిటీ ఆర్గనైజేషన్స్)లో ఇది ఒకటి. తూర్పు భారతదేశంలో అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న ఈ–వేస్ట్ నిర్వహణ సంస్థ. హుల్లాడెక్ కేంద్ర కాలుష్య నియంత్రణ మండలి నుంచి ఈ–వేస్ట్ (మేనేజ్‌మెంట్) సవరణ నిబంధనలు 2018 కింద లైసెన్స్ పొందింది. హుల్లాడెక్ కోకా కోలా, పెప్సీకో, నెస్లే ఇండియా వంటి ప్రముఖ కార్పొరేట్ సంస్థలతో పాటు కోల్‌కతా మున్సిపల్ కార్పొరేషన్, వెస్ట్ బెంగాల్ హౌసింగ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్లతో కూడా పని చేస్తోంది. హుల్లాడెక్ దేశవ్యాప్తంగా 18 రాష్ట్రాలు, 24 నగరాల్లో బ్రాంచ్ కార్యాలయాలు, చానెల్ భాగస్వాములు, సేకరణ కేంద్రాల ద్వారా కార్యకలాపాలు నిర్వహిస్తోంది. సరైన క్రమబద్ధమైన ఈ–వేస్ట్ నిర్వహణ వ్యవస్థలను ఏర్పాటు చేసి ప్రపంచాన్ని మరింత పచ్చదనంగా మార్చాలనే ప్రతిజ్ఞ చేసింది. ఈ సంస్థ బ్యాటరీలు, ప్లాస్టిక్, కాగితం, వాడిన నూనెల సేకరణ, చానలైజేషన్ కార్యక్రమాలను కూడా చేపట్టింది. సమగ్ర వ్యర్థ నిర్వహణ విధానాన్ని ప్రోత్సహిస్తోంది. మరింత సమాచారానికి దయచేసి సంప్రదించండి : 9963980259 / 9985310069

# ప్రభుత్వంపై గర్జించిన దివ్యాంగులు



కందనవోలు కర్నూల్ కలెక్టరేట్ వద్ద వైఎస్ఆర్సిపి దివ్యంగుల విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జెట్టి ప్రభుదాస్ ఆధ్వర్యంలో 25.08.2025 కర్నూలు జిల్లా కలెక్టర్ ఆఫీస్ ముందు కర్నూలు జిల్లాలోని దివ్యాంగుల నినాదములతో దివ్యాంగులకు జరిగిన అన్యాయమును ప్రశ్నించి ప్రభుత్వంపై ఒత్తిడి చేసిన దివ్యాంగులు రాష్ట్ర ప్రభుత్వం అబద్ధపు హామీలతో ప్రజలను తప్పుదోవ పట్టించి ప్రభుత్వం ఏర్పాటు చేసిన తర్వాత సంక్షేమమును పక్కదోవ పట్టించి అభివృద్ధికి తోడ్పడటానికి బదులు దివ్యాంగుల జీవితాలతో ఆటాడుకుంటుంది పర్సెంటేజీలు తగ్గించి పెన్షన్లు తీసివేసిన కూటమి ప్రభుత్వానికి అల్టిమెటం జారీ చేశారు ఇకనైనా రాష్ట్ర ప్రభుత్వం మేల్కొని ఏ ఆధారం లేని వికలాంగుల భోజన మృతి కేవలము పెన్షన్ పై ఆధారపడి బ్రతుకుతున్న వికలాంగులను ఏ విధంగా బాధ పెట్టడం వారి హక్కులను కాలరాయడమే రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమమే మాత్రమే అబద్ధపు హామీలతో అభివృద్ధిని గాలికి వదిలేసి వికలాంగుల జీవితాలతో ఆడుకోవడం అంత మంచిది కాదు అని వికలాంగుల అందరూ కలిసి మాకుమ్మడిగా తొలగించిన పెన్షన్ పెన్షన్లు పునరుద్ధరించాలని తగ్గించినపర్సెంటేజీ పెంచాలని కోరారు ఈ విధానం ఇలాగే కొనసాగితే రాష్ట్రవ్యాప్త బందుకు పిలుపునిచ్చి ఎమ్మెల్యేలు మంత్రులు ఇళ్లను ముట్టడించి మా హక్కుల సాధనకై పోరాటం కొనసాగిస్తామని ఆంధ్ర ప్రదేశ్ వైఎస్ఆర్సిపి జనరల్ సెక్రెటరీ జెట్టి ప్రభుదాసు దివ్యాంగుల విభాగం కోరారు వికలాంగుల సింహగర్జనతో కర్నూల్ కలెక్టరేట్ అటుడికి పోయింది. 2014 –2019 మధ్యకాలంలో తెలుగుదేశం హమాయంలో ఇచ్చినటువంటి పెన్షన్లను అనేక మంది వికలాంగుల పర్సెంటేజీలు తగ్గించి పెన్షన్లు తొలగించడం జరిగినది మీ ప్రభుత్వ హోమాయంలో మీరు ఇచ్చిన సర్టిఫికెట్స్ ఈరోజు తీసివేయడం తగ్గించడం అమానుషమని కర్నూలు జిల్లా వైఎస్ఆర్సిపి దివ్యాంగుల విభాగం జిల్లా అధ్యక్షుడు రామాంజనేయులు తెలియజేశారు ఈ కార్యక్రమంలో జిల్లా నలుమూలల నుంచి వచ్చినటువంటి దివ్యాంగులు నియోజకవర్గ నాయకులు మండల నాయకులు పెన్షన్లు కోల్పోయిన దివ్యాంగులు తదితరులు పాల్గొన్నారు.

## నాతో పాటుగా ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న నాయకుడు,:- వేల్పులగోపాల్

కందనవోలు న్యూస్ కర్నూలు :- కర్నూలు నగరం వేల్పులగోపాల్ మాట్లాడుతూ నాతో కలిసి నా ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న నరేష్ మరణ వార్త విని చాల బాధ కలిగింది కర్నూలు నగరం పాతబస్టాండ్ లాల్ బహుదూర్ శాస్త్రినగర్ నివాసి శ్రీనరేష్ శివైక్యం చెందారు భారతీయ జనతా పార్టీ నుంచి నేను కోడుమూరు అసెంబ్లీ నుంచి 2009 యం యల్ ఎ గా పోటీ చేసిన తరుణంలో నాయొక్క రథసారదులలో ఒకరు నాతో పాటు గ్రామ గ్రామాన ఎన్నికల ప్రచారంలో పాల్గొనడం భారతీయమజ్దూర్ సంఘ్ కర్నూలు జిల్లా అధ్యక్షుడు గా నేను బాధ్యతలను నిర్వహిస్తున్నా సందర్భంలో లాల్ బహుదూర్ శాస్త్రినగర్ నందు భారతీయమజ్దూర్ సంఘ్ 2008 సంవత్సరం నాటి చిత్రం జెండా ఆవిష్కరణ కార్యక్రమంలో శ్రీనరేష్ మరియు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



## మట్టి వినాయకుల పంపిణీ.



కందనవోలు కడప..కడప నగరంలోని 23వ డివిజన్ కార్పొరేటర్ ఐస్ క్రీమ్ రవి గారి ఆధ్వర్యంలో వినాయకుని మట్టి విగ్రహాలు పంపిణీ చేసిన మాజీ డిప్యూటీ సీఎం శ్రీ ఎస్.బి. అంజాద్ భాషా గారు, కడప నగర మేయర్ కే. సురేష్ బాబు పాల్గొన్నారు.మట్టి విగ్రహాల ద్వారా పర్యావరణాన్ని రక్షించుకోవాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమం నిర్వహించబ డింది. ప్లాస్టర్ ఆఫ్ పారిస్ (పీవోపీ) విగ్రహాల వల్ల నీటి ప్రాణుల జీవితం ప్రమాదంలో పడుతుంది. అందువల్ల భక్తులు ఎక్కువగా మట్టి విగ్రహాలనే వినియోగించాలని నేతలు కోరారు.ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు శ్రీలేఖ రెడ్డి ప్రసాద్,వెళల రామకృష్ణారెడ్డి, మహమ్మద్ షఫీ, మల్లికార్జున కిరణ్, శ్రీరంజన్ రెడ్డి, కో?ఆప్షన్ సభ్యురాలు మరియలు, జిల్లా మహిళా అధ్యక్షురాలు టిపి. వెంకటసుబ్బమ్మ, జిల్లా ఉపాధ్యక్షుడు దాసరి శివప్రసాద్, శ్యాం ప్రదీప్.నాగరాజు పెట్ యుతు తదితరులు ఉన్నారు.

## కస్టమర్లకు టెలికాం ప్రొవైడర్ల షాక్...

ముంబై, ఆగస్టు 25, (న్యూస్ పల్స్) రోజులు పెరుగుతున్న కొద్ది ఇంటర్నెట్ ధరలు పెరిగే అవకాశాలు కనిపిస్తున్నాయి. మొన్నటి వరకు అతి తక్కువ ధరకే అన్లిమిటెడ్ డేటాను పొందిన వినియోగదారులు రానున్న రోజుల్లో ఎక్కువ ధర పెట్టి డేటాను వినియోగించే పరిస్థితి వచ్చే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని కొందరు టెలికాం నిపుణులు చెబుతున్నారు. రెండేళ్ల కింద ఉన్న టెలికాం ధరలకంటే ఇప్పుడు ఎక్కువగా పెరిగాయి. ఇప్పుడు మళ్లీ పెరిగే అవకాశం ఉందని తెలుస్తుండడంతో వినియోగదారులు ఆందోళన చెందుతున్నారు.

# చవితి సంబరాలకు బనగానపల్లె సిద్ధం

**గ్రామ గ్రామాన కొలువుదీరనున్న గణనాథుడు**

**మండపాలు సిద్ధం చేసిన నిర్వాహకులు**

**ఐదు రోజులు పూజలందుకోనున్న గణనాయకులు**

**బనగానపల్లె పట్టణంలో మట్టి వినాయకులదే అగ్రస్థానం31 న నిమజ్జనం**



కందనవోలు న్యూస్ బనగానపల్లె.. బనగానపల్లె మండలంలో వినాయకచవితి పండుగ వేడుకల్ని ఘనంగా జరిపేందుకు ఆయా గ్రామాల వినాయక ఉత్సవ కమిటీలు అన్ని ఏర్పాట్లు పూర్తిచేశారు. విఘ్నాలను హరించే గణనాథుడి జన్మదినమే వినాయక చవితి. ఆది దంపతుల ప్రథమ సంతానం విఘ్నేశ్వరుడు. ఆయన్ను పూజించేనదే ఏ పనిని ప్రారంభించరు. వినాయకుడి అనుగ్రహం ఉంటే అన్ని విజయాలే. అందుకని వినాయక చవితిని కులమత, ప్రాంతభేదాలు లేకుండా చిన్నాపెద్దా భక్తిశ్రద్ధలతో జరుపుకుంటారు. చవితి వేడుకలను ఇళ్లలోను, అన్ని ఆలయాల్లోనూ ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన మండపాల్లో 3, 5, 7, 9,11 రోజుల చొప్పున నిర్వహిస్తారు. విద్యార్థులు చదువులో రాణించాలని, యువత వృత్తి, వ్యాపారాల్లో ఎదగాలని, ఉద్యోగులు పదోన్నతి పొందాలని గణనాథుడికి పూజలు చేస్తారు. వినాయక చవితి నాడే పలువురు కొత్త వ్యాపారులు ప్రారంభిస్తారు. ×బనగానపల్లె పట్టణంలో మట్టి వినాయకుల కి అగ్రస్థానం× ఇది ఇలా ఉండగా ఆర్ అండ్ బి శాఖ మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి సతీమణి శ్రీమతి ఇందిరారెడ్డి గత ఎడాదిగా బనగానపల్లెను ప్లాస్టిక్ రహిత పట్టణంగా తీర్చిదిద్దేందుకు చేస్తున్న ప్రయత్నంలో భాగంగా ప్లాస్టిక్ నిర్మూలనతో పాటు వినాయక చవితి పండుగను సైతం ప్లాస్టర్ ఆఫ్ పారిస్ విగ్రహాలను ఉపయోగించకుండా మట్టి వినాయకులనే కూచోబెట్టాలని గత నాలుగు నెలల క్రితమే బనగానపల్లె పట్టణ, మండల కేంద్ర గణేష్ ఉత్సవ సమితి వారిని కోరడంతో బనగానపల్లెలో ఈ ఏడాది మట్టితో చేసిన వినాయకులదే అగ్రతాంబూలంలమని చెప్పవచ్చు. పట్టణంలో ఎక్కడా ప్లాస్టర్ ఆఫ్ పారితో చేసిన భారీ సైజు విగ్రహాల అమ్మకాలు జరగలేదు. ఇళ్లలో పూజమందిరంలో బుల్లి గణపతులు ను ఉంచి పూజించే వారికి సైతం మంత్రి సతీమణి శ్రీమతి ఇందిరమ్మ సొంత ఖర్చుతో తయారు చేయించిన బుల్లి మట్టి వినాయక విగ్రహాలను సోమవారం నాడు పంపిణీ చేశారు. దీంతో ఈ ఏడాది మండపాల్లో, ఇళ్లల్లో మట్టి గణపతులే సందడి చేయనున్నాయి. కూటమి ప్రభుత్వం మండపాల ఏర్పాటుకు రుసుములు తీసివేయడం, ఆయా మండపాలకు ఉచిత కరెంటు ఇవ్వాలని నిర్ణయాలు తీసుకోవడంతో మండపం నిర్వాహకులకు ఆర్థిక భారం తొలగింది. అల్పపీడన ద్రోణి కారణంగా బనగానపల్లె పరిధిలో ఒక మోస్తరు వర్షాలు కురిశాయి. వంకలు,చెరువుల్లో సమృద్ధిగా నీరు లేకున్నా , శ్రీశైలం ప్రాజెక్టుకు భారీ నీటిప్రవహం రావటంతో దిగువ ప్రాజెక్టులకు నీరు వదలడంతో బనగానపల్లె పరిధిలోని ఎస్సార్బీసి, గాలేరు నగరి కాల్వలు కృష్ణాజలాల నీటి ప్రవాహంతో జలకళను సంతరించుకున్నాయి. నిమజ్జనానికి నీటి ఇబ్బందులు లేకపోవడంతో గ్రామాల్లో ఈ ఏడాది అధిక సంఖ్యలో వినాయక ప్రతిమలు మండపాల్లో విగ్రహాలు కొలువు దీర్చి పూజలు చేసేందుకు గ్రామాల్లో ప్రజలు రంగం సిద్ధం చేసుకున్నారు. దిపూజా సామాగ్రి కొనుగోళ్లతో కిటకిటలాడిన బనగానపల్లెది బుధవారం వినాయక చవితి పండుగ సందర్భంగా గణపతి విగ్రహాలను, వినాయక పూజకు అవసరమైన వస్తు సామాగ్రిని కొనుగోలు చేసేందుకు విచ్చేసిన ప్రజలతో బనగానపల్లె విపణి వీధులు కిటకిటలాడాయి. ఇళ్ళలో పూజల కోసం బుల్లి గణనాథులను రూ. 150 నుంచి రూ. 200 వరకు విక్రయాలు జరిగాయి. నియోజకవర్గ కేంద్రమైన బనగానపల్లె పట్టణంలో కూరగాయల మార్కెట్, పాతబస్టాండు, ఆస్థానం, పెట్రోలు బంక్ కూడలి ,అవుకు మెట్ట తదితర ప్రాంతాల్లో వినాయక ప్రతిమలు, పూజకు అవసరమైన పత్రి సామగ్రి, పండ్లు, పూల విక్రయాలు జోరుగా సాగాయి. పూజకు అవసరమయ్యే పత్రి సామగ్రి, అరటి పిలకలు, నైవేద్యానికి నిత్యావసర సరుకులు, కొబ్బరికాయలు, పండ్లు కలిపి ఓ కుటుంబానికి కనీసం రూ. 1,500 నుంచి రూ. 2వేలు ఖర్చు అయిఉంటుం దని అంచనా. ధరలు పెరిగినప్ప టికినీ ప్రజలు ఉత్సాహంగా కొనుగోలు చేశారు. 31న వినాయక నిమజ్జనంబనగానపల్లె పట్టణంలోని గణేష్ ఉత్సవాలు ఈనెల 31న నిమజ్జనంతో ముగుస్తాయని కేంద్ర గణేష్ ఉత్సవ సమితి సభ్యులు తెలిపారు




## వినాయక చవితి శుభాకాంక్షలు అవుకు మండల జడ్పిటిసి చల్లా శ్రీలక్ష్మి రెడ్డి



కందనవోలు అవుకు ప్రతినిధి: అవుకు మండల ప్రజలకు మండల జడ్పీటీసీ చల్లా శ్రీలక్ష్మి రెడ్డి వినాయక చవితి శుభాకాంక్షలు తెలియచేశారు విఘ్నాలను తొలగించే విఘ్నేశ్వరుడి ఆశీస్సులతో రాష్ట్రాభివృద్ధి తో పాటు ప్రజలందరి జీవితాల్లో శాంతి, ఐశ్వర్యం, ఆనందం నిండాలని కోరుకుంటున్నానన్నారు. గణనాథుడి దయతో ప్రతి కుటుంబం సుఖసంతోషాలతో ఉండాలన్నారు పర్యావరణహిత గణేష్ విగ్రహాలను ప్రతిష్టించి, పండుగను సంతోషంగా, ఆనందంగా జరుపుకోవాలని చల్లా శ్రీలక్ష్మి రెడ్డి తెలిపారు

## ఎరువుల దుకాణాలను తనిఖీ చేసిన ఏ డి ఏ మోహన్ విజయ్ కుమార్



కందనవోలు వెల్దుర్తి : పట్టణంలోని శ్రీనివాస ఆగ్రో ఏజెన్సీస్, లక్ష్మి దత్త వెంకటేశ్వర ఫర్టిలైజర్స్, ధరణి ఫర్టిలైజర్స్. సాయి కృష్ణ ఫర్టిలైజర్ ఎరువుల దుకాణాలను పత్తికొండ ఏ డి ఏ మోహన్ విజయ్ కుమార్ తాహసిల్దార్ చంద్రశేఖర్ వర్మ, మండల వ్యవసాయ అధికారి అక్బర్ బాషా తో కలిసి తనిఖీలు నిర్వహించారు యూరియ ఎరువులకు ఈపాస్ మిషన్ల ద్వారా ప్రతి రైతు ఆధార్ అనుసంధానం తో విక్రయించాలని తెలిపారు ఎరువుల కొరత సృష్టిస్తే డీలర్ల పై చర్యలు తీసుకుంటామని తెలియజేశారు ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి అక్బర్ బాషా ఏఎస్ఐ బాలకృష్ణ వ్యవసాయ శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు



కందనవోలు

బుధవారం 27-08-2025

# జ్వరాల సీజన్ వచ్చేసింది.. జర భద్రం




**డెంగ్యూలోనూ తొలుత విరేచనాలు, ఆ పై జ్వరం**

**క్రమేపీ ఎక్కువవుతున్న ఇన్‌ఫ్లూయెంజా కేసులు**

**ఊపిరితిత్తుల సమస్య ఉన్నవారు మరింత జాగ్రత్తపడాలి**

**బయటి ఆహారం తీసుకోవద్దు.. మాస్కులు తప్పనిసరి**

**తినేముందు చేతులు శుభ్రం చేసుకోవాలి**

**కామినేని ఆస్పత్రి వైద్యుల సూచనలు**

కందనవోలు హైదరాబాద్, శీతాకాలం రాక ముందే హైదరాబాద్ నగరంలో సీజనల్ జ్వరాలు ఎక్కువవుతున్నాయి. వర్షాలు వచ్చి, తగ్గిన తర్వాత ఉన్న పొడి వాతావరణంలో పలు రకాల వైరస్‌లు పెరిగి అనేక జ్వరాలకు దారితీస్తున్నాయి. ముఖ్యంగా డెంగ్యూ, ఇన్‌ఫ్లూయెంజా, చికన్ గున్యా లాంటి జ్వరాలు ఇప్పుడు ఎక్కువగా కనిపిస్తున్నాయి. వీటినుంచి నగరవాసులు తమను తాము కాపాడుకోవాలని.. వాటి లక్షణాలు గమనించుకుని జాగ్రత్త పడాలని నగరంలోని ప్రధాన ఆస్పత్రులలో ఒకటైన కామినేని ఆస్పత్రి జనరల్ మెడిసిన్ విభాగాధిపతి, సీనియర్ కన్సల్టెంట్ ఫిజిషియన్ డాక్టర్ ఎం. స్వామి అన్నారు. మరో సీనియర్ కన్సల్టెంట్ ఫిజిషియన్ డాక్టర్ హరికిషన్, కన్సల్టెంట్ జనరల్ ఫిజిషియన్లు డాక్టర్ శ్రీకృష్ణ రాఘేవంద్ర బొడ్డు, డాక్టర్ ప్రదీప్ కుమార్ పటేల్‌లతో కలిసి... జ్వరాల సీజన్ వస్తున్న నేపథ్యంలో ప్రజలను అప్రమత్తం చేసేందుకు మంగళవారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. "వర్షాలు వస్తూ, తగ్గుతూ ఉన్న ఈ తరుణంలో పలు రకాల జ్వరాలు ఎక్కువవుతున్నాయి. ముఖ్యంగా ఇన్‌ఫ్లూయెంజా, డెంగ్యూ, చికన్ గున్యా లాంటివి కనిపిస్తున్నాయి. వీటి లక్షణాలు కూడా ఇంతకుముందులా లేకుండా విభిన్నంగా కనిపించడం ఈసారి ప్రత్యేకత. డెంగ్యూలో మామూలుగా అయితే చేతులు, కాళ్ల నొప్పులు, ప్లేట్‌లెట్లు పడిపోవడం లాంటివి ఉంటాయి. కానీ, ఈ సీజన్‌లో వస్తున్నవాటిలో ముందుగా విరేచనాలు అవుతున్నాయి. ఒకటి రెండురోజుల తర్వాత జ్వరం వచ్చి అప్పుడు ప్లేట్‌లెట్లు పడిపోవడం లాంటివి కనిపిస్తున్నాయి. ఇన్‌ఫ్లూయెంజా కేసులు కూడా ఎక్కువగా ఉంటున్నాయి. వారానికి కనీసం ఐదు కేసుల వరకు ఒక్క కామినేని ఆస్పత్రికే వస్తున్నాయి. అలాగే చికన్ గున్యా కేసులూ విజృంభిస్తున్నాయి. నగరంలో వాతావరణ మార్పులు, వర్షపునీరు ఎక్కడికక్కడ నిలిచిపోవడం లాంటివి ఈ జ్వరాల వ్యాప్తికి ప్రధాన కారణాలుగా కనిపిస్తున్నాయి. దానికితోడు వాతావరణ కాలుష్యం విపరీతంగా పెరిగిపోవడంతో ఇప్పటికే ఎలర్జీలు లేదా సీఓపీడీ (క్రానిక్ అబ్‌స్ట్రక్టివ్ పల్మనరీ డిసీజ్) లాంటివి ఉన్న వారికి అయితే సమస్య చాలా తీవ్రంగా వస్తోంది. నగర ట్రాఫిక్‌లో ఒక్కసారి అలా బయటకు వెళ్లి వస్తే వెంటనే తీవ్రమైన దగ్గు, ఆయాసం లాంటివాటితో వారు బాధపడుతున్నారు. తీవ్రమైన జ్వరంతో పాటు ఊపిరితిత్తుల సమస్య కూడా వారిని వేధిస్తోంది" అని డాక్టర్ ఎం.స్వామి తెలిపారు. డాక్టర్ హరికిషన్ మాట్లాడుతూ, "ఈ సమస్యలన్నింటి నుంచి నగరవాసులు తమను తాము రక్షించుకోవాలి. అందుకు ముందుగా అసలు ఎలాంటి జ్వరం లేకముందే ఫ్లూ టీకాలు గానీ, క్వాడ్రలెంట్ టీకాలు (నాలుగు రకాల వైరస్‌లపై పోరాడేవి) గానీ తీసుకోవాలి. మామూలుగా అయితే వాటి సామర్థ్యం 6–8 నెలల పాటు పనిచేస్తుంది. కానీ, తగినన్ని జాగ్రత్తలు తీసుకుంటే ఏడాది వరకు మళ్లీ టీకా తీసుకోవాల్సిన అవసరం ఉండదు. ముఖ్యంగా రద్దీ ప్రదేశాలకు వెళ్లడం మానుకోవాలి. ఇళ్లలోను, కార్యాలయాల్లోను ఎయిర్ ఫిల్టర్లు అమర్చుకోవడం మంచిది. రోజూ తప్పనిసరిగా ఆరేడు గ్లాసుల కాచి, చల్లార్చిన నీరు తాగాలి. నీరు బుడగలు వచ్చేవరకు కాచి, తర్వాత ఒక గంట చల్లార్చి వాటిని గాజు లేదా స్టీలు సీసాలో పోసుకుని తాగుతుండాలి. ప్లాస్టిక్ వాటర్ బాటిళ్లు వాడడం కూడా మానేయాలి. బయటి ఆహారం వీలైనంత వరకు మానుకోవాలి. ఇంట్లో వేడిగా చేసుకున్న, తాజా ఆహార పదార్థాలను మాత్రమే తినాలి. దానివల్ల గ్యాస్ట్రో ఎంటరైటిస్ రాకుండా ఉంటుంది. రద్దీ ప్రదేశాలకు వెళ్లడం వీలైనంత వరకు మానుకోవాలి. బయటకు వెళ్లినప్పుడు తప్పకుండా మాస్కు ధరించాలి. ఏమైనా తినేముందు చేతులు శుభ్రం చేసుకోవాలి" అని చెప్పారు. డాక్టర్ శ్రీకృష్ణ రాఘేవంద్ర, డాక్టర్ ప్రదీప్ కుమార్ పటేల్ మాట్లాడుతూ, "చాలామంది జ్వరం వచ్చినప్పుడు మొదటి రెండు మూడు రోజులు ఇంటివద్దే డోలో లాంటి టాబ్లెట్లు వేసుకుని తగ్గకపోతే అప్పుడు ఆస్పత్రికి వస్తున్నారు. దీనివల్ల తగిన పరీక్షలు చేయడానికి సమయం దాటిపోతుంది. అలా కాకుండా ఈ సీజన్‌లో వచ్చే జ్వరాలకు మాత్రం వీలైనంత వరకు వెంటనే వైద్యులను సంప్రదించాలి. అప్పుడు లక్షణాలు చూసి, అవసరమైన రక్తపరీక్షలు చేయించి వాటికి తగిన మందులు ఇవ్వడానికి వీలుంటుంది. డెంగ్యూ, చికన్ గున్యా, ఇన్‌ఫ్లూయెంజా లాంటి వేర్వేరు రకాల సమస్యలకు వేర్వేరుగా మందులు వాడాల్సి ఉంటుంది. ఈ జాగ్రత్తలు తీసుకుంటే నగర పౌరుల ఆరోగ్యం భద్రంగా ఉంటుంది" అని సూచించారు.

## అవినీతి ప్రిన్సిపాల్ లాలప్పను సస్పెండ్ చేసి, ఐఏఎస్ తో విచారణ జరపాలి .

**విద్యార్థి, యువజన సంఘాలు(జేఏసి)**




కందనవోలు కర్నూలుకర్నూలు జిల్లాలోని కె.వి.ఆర్ జూనియర్ కాలేజ్ లో గత 13 సంవత్సరాలుగా సాగుతున్న భారీ అవినీతిపై వెంటనే ఐఏఎస్ అధికారితో ప్రత్యేక విచారణ జరపాలని జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు మహేంద్ర నాయుడు, సోషలిస్ట్ స్టూడెంట్స్ అసోసియేషన్ (రాూం) రాష్ట్ర అధ్యక్షులు శివప్రసాద్ గౌడ్, ప్రోగ్రెసివ్ స్టూడెంట్స్ అసోసియేషన్ (ఖాూం) రాష్ట్ర అధ్యక్షులు పాగంటి రాజు,డెమోక్రటిక్ స్టూడెంట్స్ ఫెడరేషన్(డిఎస్ఎఫ్ ) రాష్ట్ర ఉపాధ్యక్షులు ఉదయ్ కుమార్ లు ఆధ్వర్యంలో ఈరోజు కర్నూలు కలెక్టరేట్ ఎదురుగా గాంధీ విగ్రహం వద్ద ధర్నా నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కోరొన నిబంధనల ప్రకారం అడ్మిషన్స్ ప్రక్రియ నిర్వహించకూడదు అన్నప్పటికీ ఆయనకు సంబంధం లేనప్పటికి ఇంచార్జ్ ప్రిన్సిపాల్ గ వేరే వ్యక్తీ ఉన్నప్పటికి అడ్మిషన్ ప్రక్రియ చేసి లక్షలాది రూపాయలు స్వాహ చేశారు.మరియు లాలప్ప గత 13 సంవత్సరాలుగా స్పెషల్ ఫీజులు, అక్యుములేషన్ ఫండ్స్, పేద విద్యార్థులకు చెక్కులు ద్వార ఇవ్వవలసిన అమౌంట్ ను ఇచ్చినట్టుగ విద్యార్థుల సంతకాలను ఫోర్జరీ చేసి అమౌంట్ ఇచ్చినట్టుగ విద్యార్థుల లీస్ట్ విడుదల చేశాడు.అలగే వాచ్‌మెన్?స్వీపర్ల సంతకాలను ఫోర్జరీ చేసి కాలేజి అకౌంట్ నుండి విచ్చలవిడిగ డబ్బులు డ్రా చేశారు.లేని వాటికి ఉన్నట్టుగా చూపించి ఫేక్ రిజ్యులేషన్స్ రాసుకోని లక్షల రూపాయలు అక్రమంగా స్వాహా చేశారు.ఈయన అవినీతి కారణంగా ప్రభూత్వ విద్యావ్యవస్థ నాశనం అయింది. లాలప్ప అవినీతి చేస్తే రిటైర్డ్ ప్రిన్సిపాల్‌కు 14 నెలలుగా పెన్షన్ రాకుండా అడ్డంకులు సృష్టిస్తూన్నారు. గత ఆర్జెడి ఎంక్వైరీలో లాలప్ప అవినీతి చేశారని తెల్చితే ఆయనకు ఇంటర్మీడియట్ బోర్డ్ లో ఉన్న సంబంధాల కారణంగా ఆయన నేటికి సస్పెండ్ కాని , నేటివరకు చర్యలు తీసుకోకపోవడం కమిషనర్ కు సిగ్గు చేటు అన్నారు.అవినీతి ప్రిన్సిపాల్ లాలప్పను వెంటనే సస్పెండ్ చేసి, దోచుకున్న ప్రతి పైసా రికవరీ చేసే వరకు ఉద్యమం ఆగదని హెచ్చరించ్చరిస్తూన్నం.ఇప్పటికి స్పందించకపోతే ఇంటర్మీడియట్ బోర్డు కార్యాలయాన్ని, విద్యాశాఖ మంత్రి క్యాంప్ కార్యాలయాన్ని కూడా ముట్టడిస్తామని హెచ్చరిస్తూన్నాం.ఈ కార్యక్రమంలో జెఏసి నాయకులు వంశీ,అంజీ,కిరణ్,కాశి తదితరులు పాల్గోన్నారు.

## రహదారి విస్తరణకు ప్రభావితులు సహకరించాలి

**జిల్లా జాయింట్ కలెక్టర్ బి. నవ్య**

**ఆస్తి కోల్పోయే యజమానులతో సమావేశం**



కందనవోలు కర్నూలునగర పరిధిలో దామోదరం సంజీవయ్య కూడలి నుండి కెవిఆర్ గార్డెన్స్ వరకు రహదారి విస్తరణలో ప్రభావితమయ్యే ఆస్తి యజమానులు నగరాభివృద్ధికి సహకరించాలని జిల్లా జాయింట్ కలెక్టర్ బి.నవ్య పిలుపునిచ్చారు. మంగళవారం చెక్‌పోస్ట్ సమీపంలోని దేవి ఫంక్షన్ హాల్లో 82 మంది ప్రభావిత ఆస్తి యజమానులతో జెసి, కమిషనర్ పి.విశ్వనాథ్‌తో కలిసి సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ.. నగరానికి భవిష్యత్ రవాణా సౌకర్యాలు మెరుగుపడటానికి రహదారి విస్తరణ అత్యవసరమని, త్వరితగతిన పనులు ప్రారంభించాలని ప్రభుత్వం స్పష్టమైన ఉత్తర్వులు జారీ చేసిందన్నారు. ఎవరూ నష్టపోకుండా, ఆస్తులు కోల్పోతున్న వారికి టిడిఆర్ బాండ్ల రూపంలో, భవనాలకు నగదు రూపంలో తగిన పరిహారం అందిస్తున్నామని తెలిపారు. ఇప్పటికే కొందరికి బాండ్లు అందజేశామని, త్వరలో మిగిలిన వారికి కూడా ఇస్తామన్నారు. మెరుగైన రవాణాకు, ట్రాఫిక్ నియంత్రణకు నగరాభివృద్ధికి ప్రజలందరూ సహకరించాలని కోరారు.నగరపాలక కమిషనర్ పి. విశ్వనాథ్ మాట్లాడుతూ.. ప్రభావితుల్లో ఇప్పటికే ముగ్గురు బాధితులకు టిడిఆర్ బాండ్లు అందజేశామని, మరో 47 మందికి త్వరలో పంపిణీ చేసే ప్రక్రియ జరుగుతుందన్నారు. ఒకేసారి ప్రభావితులందరూ సహకరిస్తే పరిహారం పంపిణీ త్వరగా పూర్తి చేసి, పనులను త్వరగా ప్రారంభించవచ్చని కమిషనర్ పేర్కొన్నారు.కార్యక్రమం లో సిటీ ప్లానర్ ప్రదీప్ కుమార్, డిసిపి వెంకట రమణ, పట్టణ ప్రణాళిక అధికారి అంజాద్ బాష, బిల్డింగ్ ఇన్‌స్పెక్టర్లు తదితరులు పాల్గొన్నారు.



## ప్రజా సేవలో బాధ్యతాయుతంగా వ్యవహరించాలి

**సిబ్బంది పనితీరు మెరుగుపరచుకోవాలి**

**ఫైళ్లను ఆలస్యం చేయకుండా క్లియర్ చేయాలి**

**నూతన కార్యాలయ నిర్మాణ పనులు వేగవంతం చేయాలి**

**నగరపాలక సంస్థ కమిషనర్ పి. విశ్వనాథ్**





కందనవోలు కర్నూలుమున్సిపల్ కార్యాలయంలో ప్రజా సేవలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అధికారులు, సిబ్బంది బాధ్యతాయుతంగా, పారదర్శకంగా పనిచేయాలని నగరపాలక కమిషనర్ పి.విశ్వనాథ్ స్పష్టం చేశారు. మంగళవారం కమిషనర్ నగరపాలక కార్యాలయంలోని పలు విభాగాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రతి విభాగం సిబ్బంది క్రమశిక్షణతో పనిచేయాలని, ప్రజా సమస్యల పరిష్కారంలో ఆలస్యం జరిగితే వారిలో అసంతృప్తి పెరుగుతుందన్నారు. కాబట్టి ఏ ఫైలు కూడా వాయిదా వేయకుండా, వెంటనే క్లియర్ చేయాలని సూచించారు. ప్రజల నుండి వచ్చే ఫిర్యాదులను సీరియస్‌గా పరిగణించి తక్షణమే చర్యలు తీసుకోవాలని, ఫైళ్ల పరిష్కారంలో నిర్లక్ష్యం సహించబోమని హెచ్చరించారు. ప్రతి ఉద్యోగి సమయపాలన తప్పనిసరిగా పాటించాలని పేర్కొన్నారు.అనంతరం కమిషనర్ నిర్మాణంలో ఉన్న నూతన మున్సిపల్ కార్యాలయాన్ని పరిశీలించారు. పనుల పురోగతి గురించి అధికారులను ఆరా తీశారు. ఈ కొత్త కార్యాలయం పూర్తయితే ప్రజలకు మరింత సౌకర్యవంతమైన వాతావరణం లభిస్తుందని, కాబట్టి పనులు నాణ్యతతో కూడినవిగా, వేగంగా పూర్తి చేయాలని సూచించారు. పనుల్లో ఎలాంటి జాప్యం లేకుండా ప్రతి దశలో పర్యవేక్షణ ఉండాలని ఆదేశించారు. అలాగే అక్కడ వెంటనే స్వచ్ఛత పనులను చేపట్టాలని, మున్సిపల్ కార్యాలయ పరిసరాలను ఎల్లప్పుడూ శుభ్రంగా ఉంచుకోవాలని పేర్కొన్నారు.కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్ సతీష్ కుమార్ రెడ్డి, మేనేజర్ చిన్నరాముడు, ప్రజారోగ్య అధికారి డాక్టర్ విశ్వేశ్వర్ రెడ్డి, పారిశుద్ధ్య పర్యవేక్షక అధికారి నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

## గణేష్ నిమజ్జనానికి పకడ్బందీ ఏర్పాట్లు

**నగరపాలక సంస్థ కమిషనర్ పి. విశ్వనాథ్**

**మండపాల వద్ద స్వచ్ఛతకు సహకరించాలి**

**ఉత్సవ కమిటీ సూచనలను పరిగణనలోకి తీసుకుంటాం**

కందనవోలు కర్నూలువచ్చే నెల 4న జరగనున్న గణేష్ నిమజ్జనానికి పకడ్బందీ ఏర్పాట్లు చేస్తామని నగరపాలక కమిషనర్ పి. విశ్వనాథ్ తెలిపారు. సోమవారం మున్సిపల్ కార్యాలయంలో అధికారులు, గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులతో ఆయన సమావేశం నిర్వహించారు.గతేడాది నిమజ్జనం రోజున చోటుచేసుకున్న లోపాలు పునరావృతం కాకుండా అన్ని విభాగాలు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ఈ సందర్భంగా ఉత్సవ కమిటీ సభ్యులు.. లైటింగ్, క్రేన్లకు అదనపు డ్రైవర్లు, అందుబాటులో మెకానిక్‌లు, చెక్‌పోస్ట్ నుంచి పాత బస్టాండ్ అంబేద్కర్ విగ్రహం వరకు మైక్ సిస్టమ్, మూడు షిఫ్టులుగా పారిశుద్ధ్య సిబ్బంది నియామకం వంటి అంశాలను కోరారు.కమిషనర్ సానుకూలంగా స్పందిస్తూ.. "ఎటువంటి లోటుపాట్లు లేకుండా నిమజ్జనం జరగడానికి పకడ్బందీ ఏర్పాట్లు చేస్తాం. అందరి సూచనలను పరిగణనలోకి తీసుకుంటాం" అని స్పష్టం చేశారు.అదేవిధంగా నగరంలోని గణేష్ మండపాల వద్ద అన్నదాన కార్యక్రమాలు నిర్వహించినప్పుడు స్వచ్ఛతకు సహకరించాలని, వ్యర్థాలను ఒకచోట చేర్చి మున్సిపల్ సిబ్బందికి అందించేలా నిర్వాహకులు చొరవ చూపాలని కోరారు.కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్ సతీష్ కుమార్ రెడ్డి, మేనేజర్ చిన్నరాముడు, ప్రజారోగ్య అధికారి డాక్టర్ విశ్వేశ్వర్ రెడ్డి, ఎంఈ మనోహర్ రెడ్డి, డిఈఈ గంగాధర్, ఏఈ వైష్ణవి, పారిశుద్ధ్య పర్యవేక్షక అధికారి నాగరాజు, సూపరింటెండెంట్లు మంజుర్ బాష, వాజిద్, గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు వేణుగోపాల్, గోరంట్ల రమణ, రంగస్వామి, గిరిరాజ్ వర్మ తదితరులు పాల్గొన్నారు.

## అదృష్టం ఉంటే ఐశ్వర్యవంతులవుతారు కానీ మనసుంటే మదర్ తెరిసా కావచ్చు:- రాయలసీమ శకుంతల,



కందనవోలు న్యూస్ కర్నూలు :- దేశానికి మదర్ తెరిసా చేసిన సేవలు అమోఘమని ఆమె అనాధలకు కుష్టి రోగులకు చేసిన సేవలు మరువలేనివని రాయలసీమ మహిళా సంఘ్ వ్యవస్థాపక అధ్యక్షురాలు, జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి, రాయలసీమ శకుంతల అన్నారు. మదర్ తెరిసా జయంతిని పురస్కరించుకొని మంగళవారం అశోక్ నగర్ దగ్గర ఉన్న పట్టణ నిరాశ్రయ వసతి గృహంలో ఆమె చిత్రపటానికి పూలమాల వేసి నిరాశ్రయులకు రాయలసీమ శకుంతల చీరలు పంపిణీ చేసి తన సేవా గుణాన్ని చాటుకున్నారు. అనంతరం రాయలసీమ శకుంతల మాట్లాడుతూ. మదర్ తెరిసా 1910 వ సంవత్సరము ఆగస్టు 26న యుగోస్లేవియా దేశంలో జన్మించిందన్నారు. ఆమె చిన్నతనంలోనే సేవా గుణం అలవర్చుకొని పేదలకు సేవ చేయాలని ఉన్నత ఆశయంతో కలకత్తా మురికి వాడల నుండి కుష్టి రోగులకు సేవ చేయడం ప్రారంభించారు. ఆమె పాట్నా వెళ్లి అక్కడ కుష్టి రోగులకు కట్లు కట్టడం,ఇంజక్షన్ చేయడం నేర్చుకున్నారు. ప్రార్థించే పెదవుల కన్నా సాయం చేసే చేతులు మిన్న అనే నినాదంతో ఆమె తన జీవితాన్ని పేదలకు అంకితం చేసిన మహోన్నతమైన వ్యక్తి అని తెరిసా సేవలను శకుంతల కొనియాడారు. ఆమె స్ఫూర్తితో ప్రతి ఒక్కరూ సేవా దృక్పథం అలవర్చుకోవాలని ఆమె సూచించారు. అదృష్టం ఉంటే ఐశ్వర్యవంతులవుతారు కానీ మనసుంటే మదర్ తెరిసాలు కావచ్చు అన్ని ఆమె అన్నారు. 1997 లో కన్నుమూశారని అయినప్పటికీ ఆమె చేసిన సేవలు ప్రతి ఒక్కరి హృదయంలో స్థిరస్థాయిగా నిలిచిపోయాయని శకుంతలఅన్నారు. ఆమెను స్మరిస్తూ సమాజం మానవత్వంతో ప్రజలకు కొంతవరకైనా సేవ చేసినప్పుడే నిజమైన నివాళులు అర్పించిన వాళ్లమవుతామని ఆమె పేర్కొన్నారు. కార్యక్రమంలో వసతి గృహంలోని నిరాశ్రయులు పాల్గొన్నారు.

## నగర ప్రజలకు వినాయక చవితి శుభాకాంక్షలు



కందనవోలు కర్నూలువినాయక చవితి పర్వదినాన్ని నగర ప్రజలు ఆనందంగా, ఐకమత్యంతో జరుపుకోవాలని నగరపాలక కమిషనర్ పి.విశ్వనాథ్ మంగళవారం ఓ ప్రకటనలో ఆకాంక్షించారు. ఈ సందర్భంగా ఆయన శుభాకాంక్షలు తెలుపుతూ.. వినాయక చవితి పండుగ మన సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతిబింబమని, సమాజంలో స్నేహం, సౌహార్దాన్ని పెంపొందించే పర్వదినం అన్నారు. విఘ్నేశ్వరుడు ప్రతి ఒక్కరి జీవితంలో విఘ్నాలను తొలగించి సుఖసంతోషాలు ప్రసాదించాలని కోరుకుంటున్నట్లు తెలిపారు. నగర ప్రజలందరికీ ఆయురారోగ్యాలు, అభివృద్ధి కలగాలని ఆకాంక్షిస్తూ, పండుగను స్వచ్ఛతతో, శాంతియుతంగా జరుపుకోవాలని కమిషనర్ సూచించారు.

# సంపాదకీయం

## డబుల్ పెన్షన్ పై సర్వత్ర చర్చ...

తెలుగు రాష్ట్రాల్లో 'డబుల్ పెన్షన్' వార్త చర్చనీయమైంది. ఒకేఒక్కసారి ఎమ్మెల్యేగా గెలిచి... ఏదైనా కారణాలవల్ల నెలకో, రెండు నెలలకో 'మాజీ' అయినా జీవితాంతం పింఛను పొందవచ్చు. అదే నేత... ఎంపీగా గెలిస్తే, మాజీ అయిన తర్వాత ఆ హోదాలో మరో పింఛను ఇస్తారు. మాజీ ఎమ్మెల్యేగా రాష్ట్ర ప్రభుత్వం రూ.30వేలు పింఛను ఇస్తే... మాజీ ఎంపీలకు కేంద్ర ప్రభుత్వం రూ.31వేలు జీవితాంతం చెల్లిస్తుంది.ఇలా ఒకే వ్యక్తికి రెండేసి పింఛన్లు ఇవ్వడంలో హేతుబద్ధత ఏమిటో ఎవరికీ అర్థం కాదు. పార్లమెంటు చట్టం ప్రకారం మాజీ ఎంపీలకు, రాష్ట్ర శాసనసభ చట్టాల ప్రకారం మాజీ ఎమ్మెల్యేలకు పింఛన్లు ఇస్తున్నారు. కానీ... ఒకే వ్యక్తికి రెండు పింఛన్లు ఇవ్వకూడదనే చట్టం మాత్రం లేదు.మాజీ ఎంపీగా, మాజీ ఎమ్మెల్యేగా పని చేసి రెండు పింఛన్లు తీసుకుంటున్న వారిలో మన రాష్ట్రంలో చాలామంది ఉన్నారు. వీరిలో... వందలు, వేల కోట్ల వ్యాపారాలు చేసే బడా పారిశ్రామిక వేత్తలు, స్టార్లు, రాజకీయ వారసు లూ ఉన్నారు. మన రాష్ట్రంలో ఎమ్మెల్యేగా ఒక్కరోజు పని చేసి మాజీ అయినా జీవితాంతం రూ.30వేలు పింఛను వస్తుంది. పొరుగు రాష్ట్రం తెలంగాణలో మాజీ ఎమ్మెల్యేలకు రూ.50 వేలు పింఛను చెల్లిస్తున్నారు. ఇక... మాజీ ఎంపీలకు రూ.31 వేల పింఛను అందుతుంది. విచిత్రం ఏమిటంటే... ఒకే వ్యక్తి 2 పదవులు చేసి మాజీ అయ్యాక అటు కేంద్రం, ఇటు రాష్ట్రాలు పింఛన్లు ఇచ్చేస్తున్నాయి. ఏదేమైనా.. వాళ్లు దీనిని వదులుకోవడంలేదు. మిగిలిన వాళ్లు తమకు తెలియకుండానే రెండూ తీసుకుంటున్నారు.ఒకే వ్యక్తి ఎమ్మెల్యేగా, ఎంపీగా పనిచేస్తే రెండు పెన్షన్లు తీసుకోవడం సరికాదంటూ ఆంధ్రప్రదేశ్‌లోని మదనపల్లికి చెందిన డబ్ల్యూడీ గణేశ్ అనే ఆర్టీఐ కార్యకర్త అభిప్రాయపడ్డారు.చట్టసభ సభ్యులుగా పనిచేసిన మాజీలు ఏదో ఒక పెన్షన్ తీసుకుని మరొకటి వదిలేయాలని ఆయన విజ్ఞప్తి చేస్తున్నారు. అయితే, చట్టం అనుమతిస్తుంది కాబట్టే, వారు డబుల్ పెన్షన్ తీసుకుంటున్నారని, ఇదేమీ నేరం కాదని రాజకీయ విశ్లేషకులు అంటున్నారు.తెలుగునాట ఇలా డబుల్ పెన్షన్ తీసుకుంటున్న వారు 21 మంది ఉండగా, వారిలో సెలబ్రిటీలు, బడా వ్యాపారులు కూడా ఉన్నారు.ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ, ఎంపీలుగా పనిచేసిన వారికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు జీవితాంతం పెన్షన్లు ఇస్తాయి. వారు మరణించిన తరువాత వారి భార్య/భర్తకు కూడా పెన్షన్ ఇస్తాయి.ఎంపీలుగా పనిచేసిన వారికి భారత ప్రభుత్వం రూ.31 వేల పెన్షన్ ఇస్తుండగా, ఎమ్మెల్యేలుగా పనిచేసిన వారికి ఏపీ ప్రభుత్వం కనిష్ఠంగా రూ.30 వేల నుంచి గరిష్ఠంగా రూ.50 వేల వరకు పెన్షన్ ఇస్తోంది.ఇక తెలంగాణ కనిష్ఠంగా రూ.50 వేల నుంచి గరిష్ఠంగా రూ.70 వేల వరకు ఇస్తోందని గణేశ్ చెప్పారు.సమాచార హక్కు చట్టం(ఆర్టీఐ) ప్రకారం తాను చేసిన దరఖాస్తుకు అధికారుల నుంచి వచ్చిన సమాధానంలో ఎంపీలు, ఎమ్మెల్యేల పెన్షన్ల డేటా తెలుసుకున్నానని గణేశ్ చెప్పారు.దాని ప్రకారం.. ప్రస్తుతం భారత్‌లో 2,229 మంది మాజీ ఎంపీలు పెన్షన్లు తీసుకుంటుండగా, ఏపీలో 473 మంది, తెలంగాణలో 465 మంది మాజీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు పెన్షన్ తీసుకుంటున్నట్టు తెలిసిందని గణేశ్ అంటున్నారు.ఇవి కాకుండా వారికి ఇతర సదుపాయాలు ఉంటాయని ఆయన చెబుతున్నారు.పెన్షన్ కోసం ప్రత్యేకంగా దరఖాస్తు చేసుకోవాలని, అలాంటి వారికే పెన్షన్ వస్తుందని ఆయనంటున్నారు."చట్ట ప్రకారం రెండు పెన్షన్లు తప్పు కాకపోవచ్చు. కానీ, రాజభరణాలను రద్దు చేసిన తీరులోనే వీటిని రద్దు చేయాల్సిన సమయం వచ్చింది. అప్పట్లో సొంత ఆస్తులు అమ్ముకున్న నాయకుల కోసం ఈ పెన్షన్లు వంటివి వచ్చాయి. కానీ, ఇప్పుడు ఆ పరిస్థితి లేదు. అసలు పెన్షన్లే వద్దు అనడం లేదు. ఒక మనిషికి ఒక పెన్షన్, అది ఎమ్మెల్యేదో లేదా ఎంపీదో చాలు అంటున్నాను. ఇప్పుడు సుందరయ్య, ప్రకాశం, సంజీవయ్య వంటి వారు లేరు. పెన్షనే వద్దంటే అన్యాయం. ఒకటి చాలు, రెండు వద్దు అంటున్నాను" అని అన్నారు గణేశ్.ది శాలరీస్ అండ్ పెన్షన్ యాక్ట్' ప్రకారం ఎంపీలకు, తెలుగు రాష్ట్రాల ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలకు స్థానిక చట్టాల ప్రకారం ఈ పెన్షన్లను చెల్లిస్తున్నారు.2004 తరువాత ప్రభుత్వ ఉద్యోగంలో చేరిన వారికి కూడా పెన్షన్లు ఉండవు.అంతేకాదు, ప్రభుత్వ రంగ సంస్థలు అంటే పీఎస్‌యూలలో పనిచేసే వారికి కూడా నామమాత్రపు పెన్షన్ వస్తుంది.లేని సౌకర్యం చట్టసభల సభ్యులకు మాత్రం ప్రభుత్వం ఎందుకు ఇవ్వాలని యాక్టివిస్టులు ప్రశ్నిస్తున్నారు.గ్యాస్ సిలిండర్ మీద సబ్సిడీ వదులుకోమని చెబుతున్న ప్రభుత్వాలు, డబుల్ పెన్షన్ వదులుకోమని ఎందుకు చెప్పడం లేదు?. ఈ జాబితాలో వందల కోట్ల ఆస్తులున్న వారు కూడా ఉన్నారు. పన్ను కట్టే వ్యక్తిగా అడిగే హక్కు నాకు, నాతో పాటు మనందరికీ ఉంది" అన్నారు గణేశ్.చట్ట ప్రకారం రెండు పెన్షన్లు తీసుకోవడం నేరం కాదు కాబట్టి, వారిని విమర్శించాల్సిన అవసరం లేదని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు."ఇందులో విమర్శించడానికి ఏమీ లేదు. ఎవరైనా కావాలంటే స్వచ్ఛందంగా తమ పెన్షన్ వదులుకుంటే బావుంటుంది. కానీ, వారిని వ్యక్తిగతంగా తప్పు పట్టాల్సిన అవసరం లేదు. కొందరు ఎమ్మెల్యేలుగా ఉన్నప్పుడే జీతం తీసుకోరు, మరికొందరు తీసుకుంటారు. అందులో ధనిక, తక్కువ ఆదాయం అన్న తేడా లేదు. మేం చేసిన దానికే ఇస్తున్నారు కదా అని వారు అనుకోవచ్చు.

# శ్రీ సుబ్రహ్మణ్యస్వామివారికి విశేష అభిషేకం

కందనవోలు శ్రీశైలంలోకకల్యాణం కోసం దేవస్థానం ఆలయప్రాంగణంలోని శ్రీసుబ్రహ్మణ్యస్వామి (కుమారస్వామి) వారికి విశేష పూజలను నిర్వహించడం జరిగింది.ప్రతి మంగళవారం మరియు కృత్తికానక్షత్రం, షష్ఠి తిథి రోజులలో శ్రీ సుబ్రహ్మణ్యస్వామి వారికి



ఈ విశేష అభిషేకం మరియు పూజాదికాలు దేవస్థానం సేవగా (సర్కారిసేవగా) నిర్వహించబడుతున్నాయి.కుమారస్వామివారికి పూజలు జరపడం వలన లోకకల్యాణమే కాకుండా ప్రతి ఒక్కరికి ఉద్యోగ, వ్యాపార, వ్యవహారాలలో ఆటుపోట్లు తొలగి ఆయా పనులు సక్రమంగా జరుగుతాయి. సుబ్రహ్మణ్యస్వామి అనుగ్రహంతో శత్రుబాధలు, గ్రహపీడలు, దృష్టి దోషాలు మొదలైనవి తొలగిపోతాయి. అలాగే సంతానం కోసం పూజించేవారికి తప్పక సంతానభాగ్యం లభిస్తుందని చెప్పబడుతోంది.ఈ అభిషేకానికి ముందుగా దేశం శాంతిసౌభాగ్యాలతో విలసిల్లాలని, ప్రకృతివైపరీత్యాలు సంభవించకుండా సకాలంలో తగినంత వర్షాలు కురిసి, పంటలు బాగా పండాలని, పాడి సమృద్ధిగా ఉండాలని, జనులకు ఆయురారోగ్యాలు కలిగి వారికి అకాలమరణాలు రాకుండా ఉండాలని, దేశంలో అగ్నిప్రమాదాలు, వాహన ప్రమాదాలు మొదలైనవి జరగకుండా ఉండాలని, జనులందరూ సుఖశాంతులతో ఉండాలంటూ అర్చకస్వాములు సంకల్పాన్ని పఠించారు.తరువాత కార్యక్రమం నిర్విఘ్నంగా జరిగేందుకు మహాగణపతిపూజ జరిపించబడింది. అనంతరం శ్రీసుబ్రహ్మణ్యస్వామివారికి అభిషేకము, అర్చన తరువాత సుబ్రహ్మణ్యస్తోత్ర పారాయణలు చేయబడ్డాయి.సుబ్రహ్మణ్యస్వామి అభిషేకంలో స్వామివారికి పంచామృతాలైన పాలు, పెరుగు, తేనె, నెయ్యి, కొబ్బరి నీళ్ళు మరియు వివిధ పండ్ల రసాలతో అభిషేక కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ముఖ్యంగా వివిధ పండ్ల రసాలతో చేసే అభిషేకంతో ఎంతో ఫలితం ఉంటుందని ఆగమాలు చెబుతున్నాయి.

# మండలంలో స్వామిత్వ కార్యక్రమం ప్రారంభం

### గ్రామీణ ప్రజల ఆస్తులకు ధ్రువపత్రాలు

### ఎంపీడీవో చంద్రశేఖర్ పాములపాడు



కందనవోలు కేంద్ర ప్రభుత్వం 'స్వామిత్వ' (సర్వే ఆఫ్ విలేజస్ అబాది అండ్ మ్యాపింగ్ విత్ ఇంప్రొవైజ్డ్ టెక్నాలజీ ఇన్ విలేజ్ ఏరియాస్) కార్యక్రమానికి మండలంలోని పాములపాడు మిట్ట కందాల చెలిమిళ్ళ వానాల మద్దూరు భానుముక్కల గ్రామాలలో మంగళవారం ప్రారంభించినట్లు ఎంపీడీవో చంద్రశేఖర్ తెలిపారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 1921 సంబంధించి ఆస్తుల సిపిఎం వివరాలు సేకరించి కొలతలు వేయడానికి మూడు ప్రత్యేక టీమ్లను ఏర్పాటు చేశామన్నారు ఈ సర్వే పూర్తయితే గ్రామాల్లోని ప్రజలకు తమ ఆస్తులు, భవనాలకు సంబంధించిన వివరాలు పక్కాగా ఉంటాయి. మరోవైపు రిజిస్ట్రేషన్ల ద్వారా ప్రభుత్వ ఖజానాకు ఆదాయమూ వస్తుంది. వీటన్నింటితోపాటు కచ్చితమైన హద్దులు నిర్ణయించడంతో చాలావరకు వివాదాలు, చట్టపరమైన కేసులూ తగ్గుతాయి అన్నారు . గ్రామీణ ప్రాంతాల్లో ఇళ్ల స్థలాలన్నీ గతంలో చాలావరకు గ్రామకంఠంగా అధికారులు నమోదు చేశారు. దీంతో గృహాలు నిర్మించుకున్నా.. రికార్డుల్లో మాత్రం అదే వివరాలు ఉంచేవారని . దీంతో ఇళ్లు, భవనాలు అమ్ముకోవాలన్నా, కొనుగోలు చేయాలన్నా సమస్యలు ఎదురయ్యేవి. వారసుల పేర్లపై బదలాయింపు చాలాకష్టంగా మారేటి. ఇలాంటి వాటికి చెక్ పెట్టాలని కేంద్రప్రభుత్వం స్వామిత్వ మొదలుపెట్టిందని . అధికారులు ఆయా గ్రామాల సరిహద్దులు గుర్తిస్తుంది. అనంతరం చెరువులను, పాఠశాలలను, రహదారులను, పార్కులను, దేవాలయాలను, అంగన్వాడీ కేంద్రాలను, ప్రభుత్వ కార్యాలయాలను, ఆరోగ్య కేంద్రాలను సర్వే చేస్తారని తద్వారా ప్రభుత్వ ఆస్తులపై పూర్తి స్పష్టత వస్తుంది. ఆ తర్వాత ప్రజల గృహాలకు హద్దులు నిర్ణయించబడతాయని పంచాయతీ కార్యదర్శి డిజిటల్ అసిస్టెంట్ ఇంజనీరింగ్ అసిస్టెంట్ సర్వేలు పాల్గొని సర్వే పాల్గొని వివరాలు ఆన్లైన్ చేస్తారని వివరించారు ఈ కార్యక్రమంలో ఈ ఓ ఆర్ డి సులోచన పంచాయతీ కార్యదర్శి శాంతి కుమార్ సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు

# నంద్యాల ప్రభుత్వం ఆసుపత్రిని ఆకస్మికంగా తనిఖీ చేసిన ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి

.కందనవోలు నంద్యాల సదరన్ క్యాంపుల్లో దివ్యాంగులను ఇబ్బంది పెట్టవద్దని ఈ ఎన్ టీ వైద్యులకు ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి సలహా.రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అర్హులైన దివ్యాంగులందరికి సదరన్ క్యాంపుల ద్వారా మెడికల్ సర్టిఫికెట్ ఇచ్చి నెలకు రూ. 6 వేల పెన్షన్ అందిస్తున్నారని, కొందరు ఈ ఎన్ టీ వైద్యుల అలసత్వం వల్ల సదరన్ క్యాంపుకు వచ్చిన దివ్యాంగులు ఇబ్బంది పడుతున్నారని, ఇలా చేస్తే ముఖ్యమంత్రి చంద్రబాబు లక్ష్యం ఎలా నెరవేరుతుందని నంద్యాల పార్లమెంట్



సభ్యురాలు, లోక్ సభ టీడీపీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ డాక్టర్ బైరెడ్డి శబరి అన్నారు.ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి మంగళవారం నంద్యాల ప్రభుత్వ ఆసుపత్రిని ఆకస్మికంగా తనిఖీ చేశారు. సదరన్ క్యాంపుకు వచ్చే వికలాంగులను ఎందుకు తిప్పుకుంటున్నారని, స్లాబ్ బుక్ చేసుకోని ఆ తేదీననే వస్తే ఎందుకు పరీక్షలు చేయడం లేదని, కడప రిమ్స్ హాస్పిటల్ కు ఎందుకు రెఫర్ చేస్తున్నారని ప్రభుత్వ ఈ ఎన్ టీ డాక్టర్ ను ఎంపీ డాక్టర్ ప్రశ్నించారు. ఈ ఎన్ టీ విభాగంలో అవసరమైన ఆధునిక ఆడియో పరికరాలకు ఎంపీ నిధులు కేటాయిస్తానని, వారిని ఇబ్బంది పెట్టవద్దని, దివ్యాంగులను మీరు ఇబ్బంది పెడితే ప్రభుత్వంకు చెడ్డపేరు వస్తుందని, జాగ్రత్తలు తీసుకోవాలని ఆసుపత్రి వైద్యులకు ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి సూచనలు చేశారు.ఎంపీ శబరి వెంట ఆసుపత్రిలో మెడికల్ కళాశాల అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ మదన్ మోహన్, ఆర్ ఎం ఓ డాక్టర్ వెంకటకృష్ణ, ఈ ఎన్ టీ అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ జై బాకౌశల్, డాక్టర్ సాహెల్, సెంట్రల్ ఫుడ్ కార్పొరేషన్ డైరెక్టర్ నరహరి విశ్వనాథ్ రెడ్డి, టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి డాక్టర్ కాకరవాడ చిన్న వెంకటస్వామి, రైల్వే జోనల్ వినియోగదారుల మెంబర్ ఎ. వెంకటరంగయ్య తదితరులు పాల్గొన్నారు.

## కర్నూలు నుండి పీ. దీక్షిత్ ది ఇన్నోవేటర్ ఇన్ ఎడ్యుకేషన్ అవార్డు సాధించడం గర్వకారణం

### .శ్రీలక్ష్మి విద్యాసంస్థల ఛైర్మన్ పీ.దీక్షిత్ కు శుభాకాంక్షలు తెలిపిన రాయలసీమ సంఘాల నాయకులు.

కందనవోలు కర్నూలు: హౌస్ ఆఫ్ లార్డ్స్ బ్రిటిష్ పార్లమెంట్ యునైటెడ్ కింగ్డమ్ నందు వరల్డ్ స్కూల్స్ సమ్మిట్-2025 నుండి ది



ఇన్నోవేటర్ ఇన్ ఎడ్యుకేషన్ క్యాటగిరిలో ఇండియా నుండి ఎంపికై బ్రిటిష్ పార్లమెంట్ హౌస్ ఆఫ్ లార్డ్ సభ్యులు లార్డ్ డానియల్ బ్రెనన్ నుండి అవార్డును అందుకుని భారతదేశానికి చేరుకున్న శ్రీలక్ష్మి విద్యాసంస్థల చైర్మన్ పీ.దీక్షిత్ ను రాయలసీమ విద్యార్థి పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు రాయలసీమ రవికుమార్, రాయలసీమ హక్కుల పోరాట సమితి అధ్యక్షులు మదాసికురువ సంకన్న, జిల్లా అధ్యక్షులు అశోక్ లు స్థానిక శ్రీలక్ష్మి విద్యాలయంలో ఘణంగ సత్కరించారు ఈ సందర్భంగా రాయలసీమ విద్యార్థి పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు రాయలసీమ రవికుమార్ మాట్లాడుతూ కర్నూలు నుండి ఈ అవార్డును అందుకోవడం గొప్పవిషయమని భవిష్యత్తులో శ్రీలక్ష్మి విద్యాసంస్థల చైర్మన్ పీ.దీక్షిత్ గారు విద్యార్థులను అన్నిరంగాలలో ఉత్తమ ఫలితాలను సాధించేల తీర్చిదిద్ది విద్యాసంస్థను మరింత గొప్పగా తీర్చిదిద్దగలరని ఆయన భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించి గొప్ప అవార్డులను సైతం సొంతం చేసుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో సర్వేపల్లి విద్యాసంస్థల అధినేత పీ. శేషన్న,నాయకులు మదాసికురువ భరత్ కుమార్,రాము, మహేష్,రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# రహదారుల విస్తరణ పనులు త్వరలో ప్రారంభం

### నగరపాలక సంస్థ కమిషనర్ పి.విశ్వనాథ్

### ఆస్తి ప్రభావిత యజమానులకు పరిహారం త్వరగా అందించాలి





కందనవోలు కర్నూలునగరంలోని రహదారి విస్తరణ పనులను త్వరలో ప్రారంభించాలని నగరపాలక సంస్థ కమిషనర్ పి. విశ్వనాథ్ పట్టణ ప్రణాళిక అధికారులను ఆదేశించారు. మంగళవారం ఆయన ఉస్మానియా కళాశాల వద్ద విస్తరణ పనులు చేపట్టాల్సిన రహదారిని పరిశీలించారు.ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ.. కిడ్స్ వరల్డ్ కూడలి నుంచి బుధవారపేట బ్రిడ్జి వరకు మాస్టర్ ప్లాన్ (ఆర్డీపి-2) ప్రకారం రహదారి విస్తరణ చేపట్టాల్సి ఉందన్నారు. ఇందుకోసం ఆస్తి ప్రభావిత యజమానులకు పరిహారం త్వరలో అందిస్తామని, మొత్తం 740 మీటర్ల పొడవున పనులు జరుగుతాయని, దాదాపు 183 యజమానుల ఆస్తులు ప్రభావితమవుతాయి. నగరాభివృద్ధి కోసం ప్రజలు స్వచ్ఛందంగా ముందుకు రావాలని, పరిహారం వీలైనంత త్వరగా అందిస్తామని కమిషనర్ తెలిపారు.కార్యక్రమంలో సిటీ ప్లానర్ ప్రదీప్ కుమార్, పట్టణ ప్రణాళిక అధికారి అంజాద్ బాష, బిల్డింగ్ ఇన్స్పెక్టర్ మధుగోపాల్, ఎం. అష్రఫక్ తదితరులు పాల్గొన్నారు.

# యూరియా కొరత సృష్టిస్తే చర్యలు.

### ఆలూరు ఎమ్మార్వో శోబా సువర్ణమ్మ..



కందనవోలు న్యూస్ ఆలూరు.. రైతులకు యూరియాను అందించడంలో కొరత సృష్టిస్తే చర్యలు తప్పవని తహశీల్దార్ శోభా సువర్ణమ్మా వ్యవసాయ అధికారి వేంకటేశ్వరగౌడ్, అన్నారు. మంగళవారం రాధ స్వామి, ఫర్టి లైజర్ ఎరువుల దుకాణం,ఆలూరు రైతు భరోసా కేంద్రం 02 లను రెవిన్యూ ఇన్స్పెక్టర్ బసవన్న గౌడ్ , వీఆర్వో రవి కుమార్ తో కలిసి తనిఖీ చేసి రైతులకు యూరియా బాస్తాలను అందించారు . ఈ సందర్భంగా రసాయనిక ఎరువులు మందులు సంబంధించిన స్టాక్ రిజిస్టర్, బిల్లు బుక్కులు, గోడౌన్లు, పరిశీలించారు. అనంతరం వారు మాట్లాడుతూ యూరియాను ప్రభుత్వము నిర్ణయించిన ధరకే విక్రయించాలన్నారు. కొందరు డీలర్లు యూరియా బస్తాలను దాచిపెట్టి రైతులకు అధిక ధరలకు అమ్ముతున్నారన్న ఆరోపణలు వస్తున్నాయన్నారు. దుకాణాల యజమానులు యూరియా కొరత సృష్టించకుండా రైతులకు యూరియా బస్తాలను విక్రయించాలన్నారు. ఎవరైనా యూరియా బస్తాలను దాచిపెట్టి రైతులకు కృత్రిమ కొరత సృష్టిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని. రైతు లు నానో రసాయనిక యూరియాను డ్రోన్ ల ద్వారా పిచికారి చేయాలన్నారు..



కందనవోలు



# మట్టి గణపతే.. మహా గణపతి..7,730 ప్రతిమలతో ప్రపంచ రికార్డు..

- పీసీబీతో కలిసి కదిలి కొత్త రికార్డు సొంతం చేసుకున్న ఎన్టీఆర్ జిల్లా
- పర్యావరణ హిత గణేష్ చతుర్థిపై జన జాగృతికి వినూత్న మార్గం
- ప్రతిఒక్కరికీ పర్యావరణంపై బాధ్యతను తెలియజెప్పేందుకు దోహదం
- వినాయక చవితి అంటేనే పర్యావరణ ఉత్సవం
- గణేష్ ఉత్సవాల్లో ప్రతి అంశానికీ ఒక విశిష్టత ఉంది
- సంస్కృతి సంప్రదాయాలకు విలువనిస్తూ పర్యావరణహితంగా పండగలు జరుపుకోవాలి
- మండపాల ఏర్పాటుకు ఉచితంగా అనుమతులు, ఉచిత కరెంట్
- రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి, జిల్లా ఇన్‌ఛార్జ్ మంత్రివర్యులు సత్యకుమార్ యాదవ్



కందనవోలు ఎన్టీఆర్ జిల్లాఆరోగ్య ఆంధ్ర లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన యోగాంధ్ర మాసోత్సవాల్లో రెండు ప్రపంచ రికార్డులు సొంతం చేసుకున్న ఎన్టీఆర్ జిల్లా కొత్త ఉత్సాహంతో ముందుకు కదిలి పర్యావరణహిత గణేష్ చతుర్థిని జరుపుకునేలా ప్రజలను ప్రోత్సహించేందుకు సరికొత్త ప్రపంచ రికార్డును సొంతం చేసుకుంది. అయిదువేల పర్యావరణహిత మట్టి ప్రతిమల తయారీని లక్ష్యంగా నిర్దేశించుకోగా 7,730 ప్రతిమల తయారీతో రికార్డును కైవసం చేసుకుంది. గతంలో మహారాష్ట్రలో 4,464 ఎకోఫ్రెండ్లీ వినాయక ప్రతిమలతో రికార్డు నమోదుకాగా.. మంగళవారం జిల్లా అధికార యంత్రాంగం, విజయవాడ నగరపాలక సంస్థ, రాష్ట్ర కాలుష్య నియంత్రణ మండలి సంయుక్త ఆధ్వర్యంలో చేసిన ప్రయత్నం కొత్త రికార్డును లిఖించినట్లు వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్స్ (డబ్ల్యూబీఆర్-లండన్) భారత దక్షిణాది జాయింట్ సెక్రటరీ డా. యు.ఇలియాజర్ ప్రకటించారు. ఈ రికార్డు సాధనకు కృషిచేసిన ప్రతిఒక్కరికీ అభినందనలు తెలియజేస్తున్నట్లు పేర్కొని రికార్డు సాధించినందుకు సర్టిఫికెట్‌ను, పతకాన్ని కలెక్టర్ డా. జి.లక్ష్మీశకు అందజేశారు.మెగా ఈవెంట్ సందర్భంగా జిల్లా ఇన్‌ఛార్జ్ మంత్రివర్యులు, వైద్య ఆరోగ్య శాఖ మంత్రివర్యులు సత్యకుమార్ యాదవ్ మాట్లాడుతూ విద్యార్థులకు చిన్నప్పటి నుంచే పర్యావరణంపట్ల బాధ్యతను గుర్తుచేసేందుకు ఈ కార్యక్రమం దోహదపడుతుందన్నారు. గణేష్ ఉత్సవాల్లో ప్రతి అంశానికీ ఓ ప్రత్యేకత ఉందని.. ప్రజలు ఒకవైపు సంస్కృతి సంప్రదాయాలను కాపాడుకుంటూనే మరోవైపు పండగలను పర్యావరణహితంగా జరుపుకోవాలని పిలుపునిచ్చారు. మండపాల ఏర్పాటుకు ఉచితంగా అనుమతులతో పాటు ఉచితంగా కరెంటును రాష్ట్ర ప్రభుత్వం అందజేయడం జరుగుతోందని.. ఇందుకు రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు, ఉప ముఖ్యమంత్రివర్యులు, మంత్రివర్యులు లోకేశ్‌కు ధన్యవాదాలు తెలియజేస్తున్నట్లు తెలిపారు. ఉత్సవ కమిటీలు, మండపాల నిర్వాహకులు పండగ పవిత్రతను కాపాడుకుంటూ కార్యక్రమాలు నిర్వహించాలని.. ఇందుకు స్వీయ క్రమశిక్షణ అవసరమని సూచించారు. గణేష్ విగ్రహాల తయారీకి ప్లాస్టర్ ఆఫ్ పారిస్, రసాయన రంగులు ఉపయోగించడం వల్ల ప్రకృతి వనరులు కాలుష్యానికి గురవుతాయని.. కేన్సర్ కేసులు పెరగడానికి కాలుష్యం కూడా కారణమని పేర్కొన్నారు. ఓ గొప్ప అంశాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు చేసిన వినూత్న ప్రయత్నం రికార్డు సాధనకు తోడ్పడిందని.. ఇందుకు జిల్లా అధికార యంత్రాంగానికి అభినందనలు తెలియజేస్తున్నట్లు మంత్రి సత్యకుమార్ యాదవ్ అన్నారు.విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్ మాట్లాడుతూ విజయవాడ అంటేనే వైబ్రెంట్ నగరమని.. చెత్త రహిత నగరం కేటగిరీలో నగరానికి సెవెన్ స్టార్ రేటింగ్ లభించిందని.. ప్రజా



చైతన్యం, సమష్టి కృషివల్లే ఇది సాధ్యమైందని పేర్కొన్నారు. పర్యావరణ, ఆధ్యాత్మిక శోభతో వినాయక చవితి ఉత్సవాలను జరుపుకుందామని.. మండపాల వద్ద స్వచ్ఛతకు ప్రాధన్యమివ్వాలని సూచించారు. త్వరలో జరిగే విజయవాడ ఉత్సవ్‌ను ప్రూఫ్ ఆఫ్ కాన్సెప్టుగా ఇతర జిల్లాలకు స్ఫూర్తిదాయకంగా నిలిచేలా నిర్వహించనున్నట్లు వివరించారు. గౌరవ ప్రధాని, గౌరవ ముఖ్యమంత్రి దార్శనికతకు ప్రతిరూపాలైన వికసిత్ భారత్, స్వర్ణాంధ్ర సాకారంలో ప్రతిఒక్కరం భాగస్వాములమవుదామని పిలుపునిచ్చారు.విజయవాడ సెంట్రల్ ఎమ్మెల్యే బోండా ఉమామహేశ్వరరావు మాట్లాడుతూ ఇది పర్యావరణంపట్ల ప్రజల్లో చైతన్యం తెచ్చే ఓ గొప్ప కార్యక్రమమని పేర్కొన్నారు. ప్రతిమల తయారీలో ప్లాస్టర్ ఆఫ్ పారిస్, కృత్రిమ రంగులు వంటి వాటి వినియోగం బాగా తగ్గిందని.. అయితే వీటి వినియోగాన్ని జీరో చేయాల్సిన అవసరముందన్నారు. పర్యావరణ పరిరక్షణపట్ల ప్రతిఒక్కరూ బాధ్యతగా ఉండాల్సిన అవసరముందని.. పర్యావరణ పరిరక్షణతో నగరాన్ని, రాష్ట్రాన్ని, దేశాన్ని కాపాడుకుందామని పేర్కొన్నారు.కాలుష్య నియంత్రణ మండలి ఛైర్మన్ పి.కృష్ణయ్య మాట్లాడుతూ ఇంతమంది ప్రకృతి ప్రేమికులు ఒక్కచోట చేరి పర్యావరణ పరిరక్షణపై ప్రజలను జాగృతం చేయడం ఆనందం కలిగిస్తోందని పేర్కొన్నారు. విశాఖపట్నం, విజయవాడలో వాయు కాలుష్యాన్ని తగ్గించేందుకు సమష్టిగా కృషిచేస్తున్నామని అన్నారు. నగరంలోని ఆటోనగర్‌లో కూడా కాలుష్యాన్ని తగ్గించేందుకు గౌరవ ప్రజాప్రతినిధుల సహకారంతో కృషిచేయనున్నట్లు తెలిపారు. కృష్ణమ్మ కాలుష్యానికి గురికాకుండా కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతిఒక్కరిపైనా ఉందన్నారు. చిన్నపిల్లలకు పర్యావరణంపట్ల ఆసక్తిని కలగజేసేందుకు, బాధ్యతను పెంచేందుకు ఇలాంటి కార్యక్రమాలు దోహదం చేస్తాయని పేర్కొన్నారు. ఇది ఆరంభం మాత్రమే:సరికొత్త మైలురాయి..జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ మాట్లాడుతూ.. జిల్లాలో పర్యావరణ పరిరక్షణ, స్వచ్ఛతా లక్ష్యాలను చేరుకునేందుకు వివిధ కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని.. వినాయక చవితి ఉత్సవాల్లో మట్టి ప్రతిమలను పూజించి ప్రకృతి శోభతో ఆధ్యాత్మిక వాతావరణంలో పండగను జరుపుకునేలా ప్రోత్సహించేందుకు ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు తెలిపారు. 20 పాఠశాలలు, కళాశాలలతో పాటు దాదాపు 20 వరకు వివిధ అసోసియేషన్ల భాగస్వామ్యంతో కాలుష్య నియంత్రణ మండలి (పీసీబీ), వీఎంసీ సహకారంతో కార్యక్రమాన్ని విజయవంతం చేసినట్లు వెల్లడించారు. సీడ్ గణేష్.. క్లే గణేష్ ప్రతిమలతో రికార్డును సొంతం చేసుకున్నట్లు తెలిపారు. కార్యక్రమాన్ని విజయవంతం చేయడంలో భాగస్వాములైన ప్రతిఒక్కరికీ ధన్యవాదాలు తెలియజేస్తున్నట్లు పేర్కొన్నారు.పోలీస్ కమిషనర్ ఎస్వీ రాజశేఖరబాబు మాట్లాడుతూ వినాయక మండపాల ఏర్పాటుకు ఎలాంటి రుసుము లేకుండా అనుమతులు మంజూరు చేయడం జరుగుతోందని.. ఇందుకు ప్రత్యేక యాప్ అందుబాటులో ఉన్నట్లు తెలిపారు. శబ్ద కాలుష్యాన్ని దృష్టిలో ఉంచుకొని పండగ జరుపుకోవాలని కోరారు.కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ ఎస్.ఇలక్కియ, విజయవాడ నగర పాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర హెచ్.ఎం, విజయవాడ ఆర్డీవో కావూరి చైతన్య, పీసీబీ ఈఈ ఇ.శ్రీనివాసరావు, వీఎంసీ అదనపు కమిషనర్ డా. డి.చంద్రశేఖర్, స్థానిక నేతలు, ప్రజాప్రతినిధులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, విద్యార్థులు, వివిధ శాఖల అధికారులు తదితరులు హాజరయ్యారు.(డీఐపీఆర్వో, ఐ అండ్ పీఆర్, ఎన్టీఆర్ జిల్లా వారి ద్వారా జారీ)

## ప్రశాంతతకు మారుపేరు బనగానపల్లె
## -కలిసిమెలిసి పండుగలు జరుపుకోవాలి

**-బనగానపల్లె టౌన్ సిఐ ప్రవీణ్ కుమార్**

కందనవోలు న్యూస్ బనగానపల్లె.. బనగాలపల్లె ప్రాంతంలో అన్ని పండుగను అన్ని మతాలవారు ప్రశాంతంగా జరుపుకుంటారని ప్రశాంతతకు మారుపేరు బనగానపల్లె అని బనగానపల్లె టౌన్ సిఐ ప్రవీణ్ కుమార్ పేర్కొన్నారు. మంగళవారం నాడు అన్ని మతాల వారి పెద్దలతో బనగానపల్లె టౌన్ పోలీస్ స్టేషన్ నందు సమీక్ష సమావేశాన్ని నిర్వహించడం జరిగింది. గణేష్ ఉత్సవాలు ఆనందకరంగా ఇతరులకు ఇబ్బంది కలగకుండా జరుపుకోవాలని చెప్పారు. గ్రామ పెద్దల ఆధ్వర్యంలో ఉత్సవ కమిటీ సహకారంతో గణేష్ ఉత్సవాలు విజయవంతం చేయాలన్నారు. -పోలీసులకు సహకరించి ఉత్సవాలు విజయవంతం చేస్తాం:-పోలీసులకు సహకరించి ఉత్సవాలు విజయవంతం చేస్తామని ఉత్సవ కమిటీ గౌరవ సలహాదారులు టంగుటూరు శీనయ్య చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐలు దుగ్గిరెడ్డి, కల్పన అధ్యక్షులు మల్లారెడ్డి, బింగిమల సుబ్రమణ్యం, ఎస్ ఎస్ ఎం, సాయిరాం, బురాన్ వుద్దీన్, కోడి నాగేష్ బాబు, టీచర్ నాగరాజు, వేణుగోపాల్, రాంబాబు, మద్దిలేటి, ఖాసీం తదితరులు పాల్గొన్నారు.



## ఎమ్మెల్యే విరుపాక్షిని కలిసిన.. మదాసి/మదారి కురువ రాష్ట్ర అధ్యక్షుడు గడ్డం రామకృష్ణ..



కందనవోలు న్యూస్.. జిల్లాల పర్యటనలో భాగంగా మంగళవారం ఆలూరు నియోజకవర్గం వైఎస్ఆర్సిపి ఎమ్మెల్యే విరుపాక్షిని కలిసిన ఆంధ్రప్రదేశ్ మాదాసి.. మదారి కురువ,కురుబ వైఎస్ఆర్సిపి రాష్ట్ర అధ్యక్షుడు గడ్డం రామకృష్ణ ఈ సందర్భంగా ఎమ్మెల్యే విరుపాక్షిని శాలువాతో సన్మానించడం జరిగింది అనంతరం ఇరువురు చర్చించుకుంటూ రాష్ట్రంలో కురువలను ఏకతాటిపైకి తీసుకురావడంలో భాగంగానే ప్రకాశం గుంటూరు ప్రొద్దుటూరు తిరుపతి విస్తృతంగా పర్యటించడం జరిగిందని ఇందులో భాగంగా నేడు ఆలూరు నియోజవర్గం చిప్పగిరిలోని స్వగృహంలో ఎమ్మెల్యే ను కలవడం జరిగిందని రాష్ట్రంలో మదాసి మాదారి కురువలు కుల సర్టిఫికెట్స్ జారీ విషయంలో తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని కులం కానీ కుల సర్టిఫికెట్ జారీ చేస్తున్నారని ఎస్సీ జాబితాలో మదాసి మదారి కురువలుగా ఉన్న వారిని బీసీ బి కురుబ గా మార్చి కుల సర్టిఫికెట్ జారీ చేస్తున్నారని ఈ విషయం పైన ఏళ్ల తరబడి పోరాటం చేస్తున్నామని కావున మీరు కుల సర్టిఫికెట్ జారీ విషయంలో చొరవ చూపాలని ఈ విషయం పైన అసెంబ్లీలో ప్రస్తావించాలని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్లి కురువలకు న్యాయం చేయాలని ఎమ్మెల్యే విరుపాక్షిని కోరారు..

## జిల్లా ప్రజలకు వినాయకచవితి శుభాకాంక్షలు తెలిపిన ఎంపీ బస్తిపాటి నాగరాజు



కందనవోలు కర్నూలు కర్నూలు జిల్లా ప్రజలకు ఎంపీ బస్తిపాటి నాగరాజు వినాయక చవితి శుభాకాంక్షలు తెలిపారు...జిల్లా వాసులు విఘ్నేశ్వరుడి ఆశీస్సులతో జీవితంలో ఎదురయ్యే విఘ్నాలు, ఆటంకాలు తొలగి సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో అభివృద్ధి పథంలో సాగాలని కోరుకొంటున్నానన్నారు...పండుగను భక్తి శ్రద్ధలతో ఆనందంగా జరుపుకోవాలని సూచించిన ఆయన, మట్టి వినాయకుడిని పూజించి పర్యావరణాన్ని కాపాడుకుందామని పిలుపునిచ్చారు...

## అగాపే డెంటల్ కేర్ ఆధ్వర్యంలో మదర్ థెరిసా జయంతి వేడుకలు



కందనవోలు న్యూస్. కర్నూలుమదర్ థెరిసా 115వ జయంతి వేడుకలు కర్నూలు లో ఘనంగా నిర్వహించారు. అగాపే డెంటల్ కేర్ మరియు జీసస్ సోల్జర్స్ మినిస్ట్రీస్ సంయుక్త ఆధ్వర్యంలో కర్నూలు స్టేడియం వద్ద ఉచిత దంత వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. ఈ వైద్య శిబిరంలో దంత సమస్యలపై అవగాహనతో పాటు వాటి చికిత్స మరియు బీపీ, షుగర్ పరిశీలించారు.మదర్ థెరిసా చేసిన సేవకు గుర్తుగా అగాపే డెంటల్ కేర్ నందు వారం రోజుల పాటు ఉచితంగా చికిత్స అందిస్తామని డాక్టర్ గద్దల వెంకటేష్ తెలిపారు. జీసస్ సోల్జర్స్ మినిస్ట్రీస్ వ్యవస్థాపకులు పాస్టర్ రవికుమార్ మాట్లాడుతూ మదర్ థెరిసా చేసిన సేవలను కొనియాడారు. ఆరోగ్యం పై ప్రజలకు అవగాహన కల్పించాలన్న ఉద్దేశ్యంతో ఈ కార్యక్రమం నిర్వహించామన్నారు. స్టేడియానికి వచ్చిన పలువురు ఈ వైద్య శిబిరంలో దంత సమస్యలను పరిష్కరించుకున్నారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ గద్దల వెంకటేష్, పాస్టర్ రవికుమార్, సాయి హర్ష, శ్రీహర్ష, లోహిత్, జోసెఫ్, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

## నందీశ్వరస్వామికి విశేషపూజ

కందనవోలు శ్రీశైలంలోక కల్యాణం కోసం దేవస్థానం ఆలయప్రాంగణంలోని నందీశ్వర స్వామికి (శనగల బసవన్న స్వామివారికి) విశేషార్చనలను నిర్వహించనున్నది.ప్రతి మంగళవారం మరియు త్రయోదశి రోజున దేవస్థానసేవగా (సర్కారీసేవగా) ఈ కైంకర్యం జరిపించబడుతోంది. ప్రదోషకాలంలో అనగా సాయంసంధ్యాసమయంలో ఈ విశేషపూజలు నిర్వహించడం జరుగుతోంది.ఈ విశేషార్చనలో ముందుగా లోకక్షేమాన్ని కాంక్షిస్తూ దేశం శాంతిసౌభాగ్యాలతో విలసిల్లాలని, ప్రకృతి వైపరిత్యాలు సంభవించకుండా సకాలంలో తగినంత వర్షాలు కురిసి, పంటలు బాగా పండాలని, పాడి సమృద్ధిగా ఉండాలని, జనులకు ఆయురారోగ్యాలు కలిగి వారికి అకాలమరణాలు రాకుండా ఉండాలని, దేశంలో అగ్నిప్రమాదాలు, వాహన ప్రమాదాలు మొదలైనవి జరగకుండా ఉండాలని, జనులందరూ సుఖశాంతులతో ఉండాలంటూ అర్చకస్వాములు, వేదపండితులు సంకల్పాన్ని చెప్పడం జరుగుతుంది. అనంతరం కార్యక్రమం నిర్విఘ్నంగా జరిగేందుకుమహాగణపతిపూజను జరిపించబడుతుంది.ఆ తరువాత నందీశ్వరస్వామికి శాస్త్రోక్తంగా పంచామృతాలతోనూ, ఫలోదకాలతో హరిద్రోదకం, కుంకుమోదకం, గంధోదకం, భస్మోదకం, రుద్రాక్షోదకం, బిల్వోదకం, పుష్పోదకం, సువర్ణోదకం మరియు మల్లికాగుండంలోని శుద్ధజలంతో అభిషేకం నిర్వహిస్తారు. తరువాత నందీశ్వరస్వామికి అన్నాభిషేకం నిర్వహించబడుతుంది.వృషభసూక్తం మొదలైన వేదమంత్రాలతో శాస్త్రోక్తంగా ఈ విశేషాభిషేకాన్ని చేయడం జరుగుతుంది. తరువాత నందీశ్వరస్వామివారికి నూతనవస్త్ర సమర్పణ, విశేషపుష్పార్చనలను చేస్తారు. అనంతరం నానబెట్టిన శనగలను నందీశ్వరస్వామికి సమర్పించడం జరుగుతుంది.చివరగా స్వామికి నివేదన సమర్పించబడుతుంది.



# స్పోర్ట్స్ న్యూస్

## లాస్ట్ ఓవర్, చివరి బంతికి 6 పరుగులు అవసరం..సంజు సామ్సన్ జట్టుకు ట్విస్ట్..




కేరళ క్రికెట్ లీగ్  2025లో ఆదివారం తిరువనంతపురంలో జరిగిన మ్యాచ్ చాలా ఉత్కంఠగా కొనసాగింది. కొచ్చి బ్లూ టైగర్స్ (ఐనీఇష్త్రతి ఃశ్రీబీవ ఎతిణవతీబ)తో ఆరీస్ కొల్లం సైలర్స్ తలపడ్డాయి. ఆ క్రమంలో చివరి బంతి వరకు నరాలు తెగే ఉత్కంఠతో సాగిన ఈ మ్యాచ్‌లో సంజు సామ్సన్ టీమ్‌కి మహమ్మద్ ఆషిక్ ట్విస్ట్ ఇచ్చి జట్టను గెలిపించాడు.మొదట బ్యాటింగ్ చేసిన కొల్లం సైలర్స్ 20 ఓవర్లలో 5 వికెట్లు కోల్పోయి 236 పరుగుల భారీ స్కోర్ సాధించింది. విష్ణు వినోద్ (94), కెప్టెన్ సచిన్ బేబీ (91) విజృంభించారు. ఈ స్కోర్‌ని చూస్తే, కొచ్చి టైగర్స్‌కి టార్గెట్ చాలా కష్టమనిపించింది. కానీ, సంజు సామ్సన్ కేవలం 51 బంతుల్లో 121 పరుగులు చేసి అదరగొట్టాడు. అతడి బ్యాటింగ్ సమయంలో స్టేడియం అంతా హోరెత్తిపోయింది.కానీ, అసలు ఉంత్కంఠ చివరి ఓవర్‌లో స్టార్ట్ అయింది. కొచ్చి టైగర్స్‌కి 6 బంతుల్లో 17 పరుగులు కావాలి. మహమ్మద్ ఆషిక్ క్రీజ్‌లో ఉన్నాడు. మొదటి రెండు బంతుల్లోనే బౌండరీ, సిక్సర్‌తో ఆషిక్ అదరగొట్టాడు. మూడో బంతికి సింగిల్ తీసి ఆల్ఫీ ఫ్రాన్సిస్ జాన్‌ని స్ట్రైక్‌లోకి తెచ్చాడు. కానీ, నాలుగో బంతికి జాన్ (7) ఔట్ అయ్యాడు. అయినా, రనౌట్ అయ్యే సమయంలో ఆషిక్‌ని మళ్లీ స్ట్రైక్‌లోకి వచ్చాడు. ఐదో బంతికి పరుగు రాలేదు.దీంతో చివరి బంతికి 6 పరుగులు కావాలి. స్టేడియం మొత్తం సైలెంట్ అయింది. ఆ క్రమంలో ఆషిక్ బంతిని బలంగా కొట్టాడు..అది సిక్సర్. చివరకి కొచ్చి టైగర్స్ 4 వికెట్ల తేడాతో విజయం సాధించింది. ఆ సిక్సర్‌తో గ్రౌండ్‌లోకి వచ్చిన సంజు సామ్సన్ మొహంలో ఆనందం కనిపించింది. 121 పరుగులతో సంజు ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డ్ గెలుచుకున్నాడు. ఈ విజయంతో కొచ్చి టైగర్స్ తమ మూడు మ్యాచ్‌లలో 3 విజయాలతో మంచి జోరుతో ఉంది.సంజు సామ్సన్ టీ20 ఇంటర్నేషనల్ కెరీర్ గురించి చెప్పాలంటే, 42 మ్యాచ్‌లలో 38 ఇన్నింగ్స్‌లో 861 పరుగులు చేశాడు. తన యావరేజ్ 25.38, మూడు సెంచరీలు, రెండు హాఫ్ సెంచరీలు ఉన్నాయి. గత ఏడాది నుంచి ఓపెనర్‌గా సంజు కొత్త జోష్‌లో కనిపిస్తున్నాడు. బంగ్లాదేశ్, సౌత్ ఆఫ్రికా సిరీస్‌లలో 5 ఇన్నింగ్స్‌లలో మూడు సెంచరీలు బాదాడు. సెప్టెంబర్ 9 నుంచి యూఏఈలో జరిగే ఆసియా కప్‌కి కూడా సంజు భారత జట్టులో స్థానం దక్కించుకున్నాడు.

## యూఎస్ ఓపెన్‌లో హైడ్రామా.. రాకెట్‌ను విరగ్గొట్టిన డానియెల్ మెద్వదేవ్.. వీడియో వైరల్..




యూఎస్ ఓపెన్‌లో హైడ్రామా చోటు చేసుకుంది. ఈ టోర్నీ ఫస్ట్ రౌండ్‌లోనే మాజీ చాంపియన్ డానియల్ మెద్వదేవ్ ఓటమిని ఎదుర్కొన్నాడు. మెద్వదేవ్‌పై ఫ్రెంచ్ ఆటగాడు బెంజిమన్ బాంజీ విజయం సాధించాడు. ఈ మ్యాచ్ సమయంలో ఓ నాటకీయ పరిణామం చోటుచేసుకుంది. మూడో సెట్‌లో మెద్వదేవ్ ఓడిపోతున్న సమయంలో ఓ ఫోటోగ్రాఫర్ గ్రౌండ్‌లోకి వచ్చాడు. ఆ సమయంలో మెద్వదేవ్ కాస్త శ్రుతి మించి ప్రవర్తించాడు మ్యాచ్ జరుగుతున్న సమయంలో ఫొటోగ్రాఫర్ అడ్డురావడంతో చైర్ అంపైర్ మరోసారి బాంజీకి ఫస్ట్ సర్వ్ చేసే అవకాశం ఇచ్చాడు. అప్పటికి 3-6, 5-7, 4-5 స్కోరుతో బాంజీ విన్నింగ్ పాయింట్ కోసం ఎదురుచూస్తున్నాడు. ఆ సమయంలో మెద్వదేవ్ హంగామా చేశాడు. ప్రత్యర్థికి మళ్లీ ఫస్ట్ సర్వ్ ఇవ్వడాన్ని నిరసించాడు. తన అరుపులతో స్టేడియంలోని ప్రేక్షకుల్ని రెచ్చగొట్టాడు. దీంతో ప్రేక్షకులు మెద్వదేవ్‌కు అనుకూలంగా అరిచారు. అందువల్ల ఆరున్నర నిమిషాల పాటు మ్యాచ్ ఆగిపోయింది. ఆట ఆరంభమైన తర్వాత మూడో సెట్‌లో బ్రేక్ పాయింట్ సాధించిన మెద్వదేవ్ ఆ సెట్‌ను సొంతం చేసుకున్నాడు మూడో సెట్‌లో దూకుడును నాలుగో సెట్‌లో కూడా మెద్వదేవ్ కొనసాగించాడు. 0-6 స్కోరుతో ఆ సెట్‌ను సొంతం చేసుకున్నాడు. ఓటమి ఖాయనుకున్న దశలో మెద్వదేవ్ వరుసగా రెండు సెట్లు స్వంతం చేసుకుని మ్యాచ్‌ను టైబ్రేకర్‌కు తీసుకెళ్లాడు. అయితే చివరి సెట్‌లో మాత్రం ఫ్రెంచ్ ఆటగాడు బెంజిమన్ బాంజీ సత్తా చాటాడు (ఓవటలవటవల జూ రాజూవని వశ్రీతిఎతినిజీబితినీని). 6-4 స్కోరుతో ఆ సెట్‌ను సొంతం చేసుకుని మ్యాచ్ గెలిచాడు. దీంతో మెద్వదేవ్ ఫస్ట్ రౌండ్‌లోనే యూఎస్ ఓపెన్ నుంచి నిష్క్రమించాల్సి వచ్చింది. ఆ కోపంలో మైదానంలోనే తన రాకెట్‌ను మెద్వదేవ్ విరగ్గొట్టేశాడు.

## ఆసియా కప్‌కు ముందు బీసీసీఐకి షాక్..! టీమిండియా స్పాన్సర్‌షిప్‌కు డ్రీమ్ 11 గుడ్‌బై..!

। భారత క్రికెట్ నియంత్రణ మండలి తో ఒప్పందాన్ని ఫాంటసీ స్పోర్ట్స్ కంపెనీ డ్రీమ్ 11 ) రద్దు చేసుకున్నది. మూడేళ్ల కాలానికి రూ.358కోట్ల స్పాన్సర్‌షిప్ కోసం 2023లో డ్రీమ్ 11 ఒప్పందం చేసుకున్న విషయం తెలిసిందే. ఒప్పందంలో భాగంగా డ్రీమ్ 11 లోగో టీమ్ ఇండియా జెర్సీపై కనిపించింది. అయితే, ఇటీవల కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన 'ఆన్‌లైన్ గేమింగ్ బిల్లు-2025' నేపథ్యంలో కంపెనీ కార్యకలాపాల్లో ఇబ్బందులను ఎదుర్కొంటున్నది. ఈ క్రమంలో ఒప్పందం నుంచి తప్పుచుకోవాలని కంపెనీ నిర్ణయించుకుంది. వాస్తవానికి డ్రీమ్ 11పై బీసీసీఐ చర్యలు తీసుకునే అవకాశం లేదని సమాచారం. అర్థాంతరంగా ఒప్పందాన్ని రద్దు చేసుకుంటే నిబంధనల ప్రకారం బీసీసీఐ భారీగా జరిమానా విధించే అవకాశం ఉంటుంది.డ్రీమ్ 11 విషయంలో జరిమానా విధించే ఛాన్స్ లేదని తెలుస్తున్నది. ఇందుకు ప్రధాన కారణం ఒప్పందంలోని ప్రత్యేక నిబంధన. ఈ నిబంధన ప్రకారం ప్రభుత్వ చట్టం ఏదైనా కంపెనీ ప్రధాన వ్యాపారాన్ని ప్రభావితం చేస్తే.. ఆ కంపెనీ జరిమానా లేకుండానే ఒప్పందం నుంచి తప్పుకునేందుకు వీలుంది. వాస్తవానికి డ్రీమ్ 11 ఆదాయంలో ఎక్కువ భాగంగా ఫాంటసీ స్పోర్ట్స్ నుంచే వస్తుంది. తాజాగా ఇది నిషేధ జాబితాలోకి చేర్చడంతో డ్రీమ్ 11 జరిమానా నుంచి బయటపడే వీలు కలిగింది. డ్రీమ్ 11 తీసుకున్న నిర్ణయంతో బీసీసీఐ సందిగ్ధంలో పడింది. త్వరలోనే ఆసియా కప్ వంటి కీలక టోర్నీలున్నాయి. ప్రస్తుతం టీమ్ ఇండియాకు అధికారిక స్పాన్సర్ లేదు. ఈ క్రమంలో బోర్డు కొత్త స్పాన్సర్‌ను వెతికి పట్టుకోవాల్సిన పరిస్థితి ఉన్నది. తక్కువ సమయంలో పెద్ద బ్రాండ్‌తో ఒప్పందం సవాల్‌తో కూడకున్నదే. కాబట్టి అంత సులభం కాదని పేర్కొంటున్నారు.ప్రస్తుతం ఆసియా కప్ టోర్నీకి సమయం దగ్గరపడుతున్నది. క్రికెట్ వాణిజ్య ప్రపంచంలో ఆర్థిక బలం, బ్రాండ్ విలువ రెండింటికీ స్పాన్సర్ ఉ




నికి కీలకమైంది. 2023లో బైజు స్థానంలో బీసీసీఐకి ప్రధాన స్పాన్సర్ హక్కులను డ్రీమ్ 11 సొంతం చేసుకుంది. ఈ స్పాన్సర్‌షిప్ ఒప్పందం ధర దాదాపు రూ.358 కోట్లు. ప్రస్తుత పరిస్థితుల్లో కంపెనీ ఒప్పందం నుంచి వైదొలగాల్సిన పరిస్థితి నెలకొంది.

## యూఎస్ ఓపెన్‌లో హై డ్రామా.. ఫస్ట్ రౌండ్‌లోనే మెద్వదేవ్ ఓటమి.. రాకెట్‌ను విరగొట్టిన రష్యన్..




న్యూయార్క్ : యూఎస్ ఓపెన్ టెన్నిస్ టోర్నీలో హైడ్రామా చోటుచేసుకున్నది. గ్రాండ్ స్లామ్ ఫస్ట్ రౌండ్‌లోనే మాజీ చాంపియన్ డానియల్ మెద్వదేవ్ ఓటమి పాలయ్యాడు. రసవత్తరంగా సాగిన మ్యాచ్‌లో ఫ్రెంచ్ ప్లేయర్ బెంజిమన్ బాంజీ విజయం సాధించాడు. అయితే ఈ మ్యాచ్‌లో ఓ నాటకీయ పరిణమాం చోటుచేసుకున్నది. మూడవ సెట్‌లో మెద్వదేవ్ ఓడిపోతున్న సమయంలో.. ఓ ఫోటోగ్రాఫర్ గ్రౌండ్‌లోకి వచ్చాడు. దీంతో చైర్ అంపైర్ మరోసారి బాంజీకి ఫస్ట్ సర్వ్ చేసే అవకాశం ఇచ్చాడు. అప్పుడు 3-6, 5-7, 4-5 స్కోరుతో బాంజీ చాంపియన్‌షిప్ పాయింట్ కోసం ఎదురుచూస్తున్నాడు.

## టీమ్ ఇండియాకు కొత్త స్పాన్సర్ షిప్.. పోటీలో టయోటా, ఫిన్‌టెక్ స్టార్టప్




టీమ్ ఇండియా క్రికెట్‌కు సంబంధించి ఒక హాట్ హాట్ న్యూస్ వచ్చేసింది. మన ఇండియన్ క్రికెట్ టీమ్‌కి టైటిల్ స్పాన్సర్‌గా ఉన్న డ్రీమ్11 తాజాగా షాకింగ్ నిర్ణయం తీసుకుంది. ఇకపై టీమ్ ఇండియాకు స్పాన్సర్ చేయమని చెప్పింది. దీంతో ఃఅఅఎ కొత్త స్పాన్సర్ కోసం వేట మొదలెట్టింది.ఈ క్రమంలోనే సెప్టెంబర్ 9 నుంచి యూఏఈలో జరగబోయే ఆసియా కప్‌కి ముందు ఈ స్పాన్సర్‌షిప్ హడావిడి మొదలైంది. డ్రీమ్11 ఎందుకు వెనక్కి తగ్గిందంటే, ఇటీవల పార్లమెంట్‌లో ఆన్‌లైన్ గేమింగ్ రెగ్యులేషన్ బిల్ ఆమోదం పొందింది. ఈ బిల్ కారణంగా డ్రీమ్11 ఃఅఅఎకి తమ నిర్ణయాన్ని తెలియజేసింది.ఈ క్రమంలో రెండు పెద్ద సంస్థలు టీమ్ ఇండియాకు స్పాన్సర్ కోసం ముందుకొచ్చాయని నివేదికలు చెబుతున్నాయి. వాటిలో ఒకటి టయోటా మోటార్ కార్పొరేషన్, రెండోది ఒక ఫిన్‌టెక్ స్టార్టప్. టయోటా లాంటి గ్లోబల్ బ్రాండ్, ఇంకోవైపు కొత్తగా ఊపందుకుంటున్న ఫిన్‌టెక్ స్టార్టప్ ఈ రెండూ రేసులో ఉన్నాయి. కానీ ఇంకా అధికారిక టెండర్ ప్రాసెస్ మొదలు కాలేదు.జెర్సీలు మాత్రం..ఇక ఆసియా కప్ జెర్సీల విషయానికొస్తే, డ్రీమ్11 లోగోతో జెర్సీలు ఇప్పటికే ప్రింట్ అయిపోయాయట. కానీ, ఈ కొత్త అప్?డేట్ కారణంగా ఆ జెర్సీలు ఆసియా కప్‌లో ఉపయోగించరు. ఇప్పుడు ఃఅఅఎ కొత్త స్పాన్సర్ లోగోతో జెర్సీలు తయారు చేయాల్సి ఉంటుంది. ఃఅఅఎ సెక్రటరీ దేవజిత్ సైకియా ఈ విషయంపై స్పందిస్తూ మేం దేశంలోని చట్టాలను పాటిస్తాం. ఒకవేళ ఏదైనా అనుమతించబడకపోతే, మేం దాన్ని చేయమని అన్నారు. ఈ క్రమంలో కేంద్ర ప్రభుత్వం రూపొందించిన ప్రతి విధానాన్ని ఃఅఅఎ అనుసరిస్తుందన్నారు.ఆసియా కప్ సెప్టెంబర్ 9న దుబాయ్, అబుదాబిలలో మొదలై, సెప్టెంబర్ 28న ఫైనల్‌తో ముగుస్తుంది. దీంతో ఇప్పుడు కొత్త స్పాన్సర్ ఎవరవుతారన్న దానిపైనే ఆసక్తి నెలకొంది. టయోటా లాంటి జెయింట్ గెలుస్తుందా? లేక ఫిన్‌టెక్ స్టార్టప్ సర్‌ప్రైజ్ ఇస్తుందా అనేది చూడాలి మరి.

## టీమిండియా స్పాన్సర్‌షిప్ నుంచి తప్పుకున్న డ్రీమ్11.. ధృవీకరించిన బీసీసీఐ..!

టీమిండియా స్పాన్సర్‌షిప్ నుంచి డ్రీమ్11 తప్పుకుంది. బీసీసీఐతో జరిగిన రూ.358కోట్ల ఒప్పందం నుంచి గడువుకు ముందు అర్థాంతరంగా డ్రీమ్11 రద్దు చేసుకుంది. ఇటీవల కేంద్ర ప్రభుత్వం పార్లమెంట్‌లో 'ఆన్‌లైన్ గేమింగ్ బిల్లు 2025ని ప్రవేశపెట్టిన విషయం తెలిసిందే. ఈ క్రమంలో ఒప్పందం నుంచి వైదొలగాలని ఫాంటరీ స్పోర్ట్స్ కంపెనీ నిర్ణయించుకుంది. బీసీసీఐతో ఒప్పందాన్ని రద్దు చేసుకున్న విషయాన్ని బీసీసీఐ ధ్రువీకరించింది. బీసీసీఐ కార్యదర్శి దేవజిత్ సైకియా మాట్లాడుతూ.. ఆన్‌లైన్ గేమింగ్ ప్రమోషన్ అండ్ రెగ్యులేషన్ బిల్ 2025 ఆమోదం నేపథ్యంలో ఒప్పందం ముగిసిందన్నారు. భవిష్యత్‌లో ఆ సంస్థతో బీసీసీఐకి ఒప్పందం ఉండదన్నారు. ఇదిలా ఉండగా.. ఇటీవల డ్రీమ్ 11 ప్రతినిధులు బీసీసీఐ కార్యాలయానికి చేరుకొని టీమిండియా ప్రధాన స్పాన్సర్‌గా ఇకపై కొనసాగలేమని సీఈవో హేమంగ్ అమిన్ అధికారికంగా బీసీసీఐకి వెల్లడించారు.ఒప్పందం రద్దయిన నేపథ్యంలో రాబోయే ఆసియా కప్‌లో భారత జట్టు డ్రీమ్ 11 లోగో లేకుండానే మైదానంలోకి దిగబోతున్నది. బీసీసీఐ




త్వరలోనే కొత్త స్పాన్సర్ కోసం టెండర్ జారీ చేసే అవకాశం ఉంది. బైజు స్థానంలో 2023లో బీసీసీఐ స్పాన్సర్ హక్కులను డ్రీమ్ 11 సొంతం చేసుకుంది. ఈ స్పాన్సర్ ఒప్పందం విలువను రూ..358 కోట్లుగా నిర్ణయించారు. కానీ, ప్రస్తుత పరిస్థితుల నేపథ్యంలో కంపెనీ ఒప్పందం నుంచి వైదొలిగింది. ఈ నిర్ణయం భారతదేశంలో క్రికెట్ నియంత్రణ మండలిపై మాత్రమే కాకుండా క్రీడా ప్రపంచంపై ప్రభావం కనిపించనున్నది. ఐపీఎల్ ఫ్రాంచైజీలకు స్పాన్సర్‌గా ఉంది. డ్రీమ్ 11కు పలువురు క్రికెటర్లు బ్రాండ్ అంబాసిడర్లుగా ఉన్నారు. ఇందులో మహేంద్ర సింగ్ ధోని, రోహిత్ శర్మ, హార్దిక్ పాండ్యా, రిషబ్ పంత్, జస్‌ప్రీత్ బుమ్రా వంటి అగ్ర క్రికెటర్లు ఈ జాబితాలో ఉన్నారు. 2020లో భారత్-చైనా మధ్య ఉద్రిక్తతల సమయంలో వీవో ఐపీఎల్ టైటిల్ స్పాన్సర్‌షిప్‌ను వదులుకున్న సమయంలో డ్రీమ్11 కొంతకాలం టైటిల్ స్పాన్సర్‌గా వ్యవహరించింది. తాజాగా డ్రీమ్11 అకస్మాత్తుగా స్పాన్సర్‌షిప్ నుంచి తప్పుకోవడం బీసీసీఐకి ఇబ్బందికరంగా మారింది. కొత్త స్పాన్సర్‌ను వెతికిపట్టుకోవడం సవాల్‌గా మారింది. అయితే, దాని ప్రభావం ప్రపంచవ్యాప్తంగా అనేక లీగ్‌లు, ఆటగాళ్లపై కనిపించనున్నది.ఆసియా కప్ ఈ ఏడాది సెప్టెంబర్ రెండోవారం చివరలో మొదలుకానున్నది. దాంతో బీసీసీఐకి స్పాన్సర్స్‌ను తక్కువ సమయంలో వెతకాల్సి ఉంది. ప్రస్తుతానికి ఆటగాళ్ల జెర్సీలపై లోగో కనిపించదు. ఇది బ్రాండ్ విలువ, ఆదాయం రెండింటిని ప్రభావితం చేయనున్నది. 2020లో వివో వైదొలిగిన తర్వాత డ్రీమ్-11 ఐపీఎల్ టైటిల్ స్పాన్సర్‌షిప్‌గా వ్యవహరించిన సమయంలో ఇదే పరిస్థితి నెలకొంది.

కందనవోలు






# బాలయ్య వ్యక్తి కాదు.. అందుకే విలన్ గా చేస్తున్నా



నందమూరి బాలకృష్ణ పవర్ హౌస్ లాంటి వారంటున్నారు టాలీవుడ్ టాలెంటెడ్ యాక్టర్ ఆది పినిశెట్టి. బాలకృష్ణ ఒక వ్యక్తి కాదని, ఆయనొక శక్తి అని కామెంట్ చేశారు ఆది. నందమూరి బాలకృష్ణ, బోయపాటి శ్రీను కలయికలో నాలుగో సినిమాగా అఖండ2 తాండవం తెరకెక్కుతున్న విషయం తెలిసిందే. ఈ సినిమా లో ఆది పినిశెట్టి విలన్ గా నటిస్తున్నారు. బాలయ్య ఒక పవర్‌హౌస్ తాజాగా ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న ఆది, బాలకృష్ణతో కలిసి వర్క్ చేయడం, ఆ ఎక్స్‌పీరియెన్స్ గురించి మాట్లాడారు. బాలయ్య ఒక పవర్‌హౌస్ అని, ఆయన స్క్రీన్ పై ఎలా కనిపిస్తారో, నిజ జీవితంలోనూ ఆయన వ్యక్తిత్వం అలానే ఉంటుందని, ఆయన దృఢ సంకల్పం, కష్టించి పని చేయాలనే తపన ఎంతోమందికి స్ఫూర్తినివ్వడంతో పాటూ ఆదర్శంగా నిలుస్తాయన్నారు. ఆయన డైరెక్షన్ లో మ్యాజిక్ ఉంది బాలయ్య నుంచి తాను ఎన్నో విషయాలను నేర్చుకున్నానని చెప్పిన ఆది, బోయపాటి శ్రీను డైరెక్షన్ లో ఓ మ్యాజిక్ ఉంటుందని, బాలయ్య- బోయపాటి కాంబోలో సినిమా అంటే అది నెక్ట్స్ లెవెల్ లో ఉంటుందని, అలాంటి సినిమాలో తనకు ఛాన్స్ రావడం అదృష్టంగా భావిస్తున్నట్టు ఆది చెప్పుకొచ్చారు. కాగా బోయపాటి దర్శకత్వంలో ఆది గతంలో నటించిన సందర్భాలున్నాయి. విలన్ పాత్రలకు లిమిట్స్ ఉండవు ఓ వైపు హీరోగా నటిస్తూ కూడా విలన్ పాత్రలు చేయడంపై కూడా ఆది ఈ సందర్భంగా మాట్లాడారు. మనిషిలో మంచీ, చెడూ రెండూ ఉంటాయని, పాజిటివ్ పాత్రలు మాత్రమే చేస్తుంటే కొంతకాలానికి వాటిపై ఇంట్రెస్ట్ తగ్గుతుందని, కానీ విలన్ క్యారెక్టర్లకు ఎలాంటి లిమిట్స్ ఉండవని, పైగా విలన్ క్యారెక్టర్ లో నటనకు ఎక్కువ ఆస్కారం ఉంటుందని, అందుకే విలన్ క్యారెక్టర్లు ఇంట్రెస్టింగ్ గా ఉంటాయని పేర్కొన్నారు ఆది. ఎక్కువవుతున్న వాయిదా వార్తలు ఇక అఖండ2 విషయానికొస్తే ఇప్పటికే షూటింగ్ పూర్తి చేసుకున్న ఈ సినిమా సెప్టెంబర్ 25న ప్రేక్షకుల ముందుకు రావాల్సి ఉంది. కానీ పోస్ట్ ప్రొడక్షన్ లేటవుతుందని, సినిమా వాయిదా పడటం తప్పదని ఫిల్మ్ నగర్ సర్కిల్స్ లో వార్తలు వినిపిస్తున్నాయి. ప్రగ్యా జైస్వాల్, సంయుక్త మీనన్ హీరోయిన్లుగా నటిస్తున్న ఈ సినిమాకు తమన్ సంగీతం అందిస్తున్నారు.



# ఓజిలో స్పెషల్ ఎట్రాక్షన్ అదేనట!



పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ హీరోగా నటిస్తున్న సినిమాల్లో ఓజి సినిమాపై ఉన్న క్రేజ్ అంతా ఇంతా కాదు. పవన్ హీరోగా సుజిత్ దర్శకత్వంలో సినిమా వస్తుందని అనౌన్స్‌మెంట్ వచ్చినప్పటి నుంచే ఈ సినిమాపై భారీ హైప్ నెలకొనగా, సినిమా నుంచి గ్లింప్స్ వచ్చాక ఆ హైప్ ఇంకాస్త పెరిగింది. అందుకే ఓజికి సంబంధించిన ఎవరు ఎక్కడ కనిపించినా పవన్ ఫ్యాన్స్ సందర్భంతో పన్లేకుండా ఓజి ఓజి అని అరుస్తూ తెగ గోల చేశారు. ఓజి ఫస్ట్ సింగిల్‌కు సూపర్ రెస్పాన్స్ గ్యాంగ్‌స్టర్ డ్రామాగా తెరకెక్కుతున్న ఓజి సినిమా సెప్టెంబర్ 25న ప్రేక్షకుల ముందుకు రానున్నట్టు మేకర్స్ ఇప్పటికే అనౌన్స్ చేయగా, రిలీజ్ దగ్గర పడుతున్న నేపథ్యంలో చిత్ర యూనిట్ ప్రమోషన్స్ ను మొదలుపెట్టింది. అందులో భాగంగానే మొన్నీ మధ్య ఫస్ట్ సింగిల్ ను రిలీజ్ చేసి ఆ సాంగ్ తో ఆడియన్స్ నుంచి మంచి రెస్పాన్స్ ను అందుకున్నారు. ఓజి సెకండ్ సింగిల్‌గా మెలోడీ ఓజాస్ గంభీర అంటూ సాగే ఫస్ట్ సాంగ్ పవన్ ఫ్యాన్స్ ను విపరీతంగా ఆకట్టుకోగా, ఇప్పుడు సెకండ్ సాంగ్ రిలీజ్ కు ప్రణాళికలు సిద్ధమవుతున్నట్టు తెలుస్తోంది. అయితే ఓజి నుంచి రెండో పాటగా మేకర్స్ ఓ మంచి మెలోడీ సాంగ్ ను రిలీజ్ చేయనున్నట్టు సమాచారం. ఈ సాంగ్ లో పవన్ కళ్యాణ్ తో పాటూ హీరోయిన్ ప్రియాంక అరుళ్ మోహన్ కూడా కనిపించనున్నారు. యాక్షన్ థ్రిల్లర్ గా తెరకెక్కుతున్న ఓజి లో ఈ రొమాంటిక్ సాంగ్ స్పెషల్ ఎట్రాక్షన్ గా నిలవనుందని, ఈ సాంగ్ కు తమన్ ఇచ్చిన ట్యూన్ తో పాటూ పవన్- ప్రియాంకల కెమిస్ట్రీ ఈ సాంగ్ ను స్పెషల్ గా నిలబెడుతుందని టాక్ వినిపిస్తోంది. ఈ మెలోడీ సాంగ్ ను నెక్ట్స్ వీక్ రిలీజ్ చేయనున్నారని, త్వరలోనే ఆ సాంగ్ కు సంబంధించిన అఫీషియల్ అనౌన్స్‌మెంట్ వచ్చే వీలుందని తెలుస్తోంది.


# ఇండియన్ సినిమాకు 'వన్ అండ్ ఓన్లీ' మెగాస్టార్..!



మెగాస్టార్ చిరంజీవి అనేది మెగా ఫ్యాన్స్ కి ఒక ఎమోషన్. ఇండియన్ సినిమా హిస్టరీలో చిరంజీవికి ప్రత్యేకమైన పేజీలు ఉంటాయి. ఎలాంటి సినీ నేపథ్యం లేకుండా వచ్చి తనకంటూ మెగా అభిమానుల సంద్రాన్నే ఏర్పాటు చేసుకున్నారు ఆయన. యాక్టర్ అవ్వాలనుకున్న కల సాకారం చేసుకునేందుకు ప్రతి అవకాశాన్ని వదులుకోకుండా వాడుకున్నారు. ఇంతింతై వటుడింతై అన్నట్టుగా ముందు చిన్న చిన్న పాత్రలు చేసి ఆ తర్వాత సైడ్ రోల్స్, విలన్ రోల్స్ చేసి అక్కడ టాలెంట్ చూపించి లీడ్ రోల్స్ చేస్తూ వచ్చారు. కెరీర్ తొలినాళ్లలో.. చిరంజీవి 1978లో కెరీర్ ప్రారంభించారు. ఆయన కెమెరా ముందుకు వెళ్లింది పునాదిరాళ్లు అయినా ముందు రిలీజైంది మాత్రం ప్రాణం ఖరీదు సినిమా. బాపు, కె.బాలచందర్ లాంటి డైరెక్టర్స్ తో కెరీర్ తొలినాళ్లలో పనిచేసిన చిరంజీవి తన కెరీర్ ని ఎలా మలచుకోవాలో డిసైడ్ అయ్యారు. అదే క్రమంలో పున్నమి నాగు, కోతల రాయుడు, మొగుడు కావాలి సినిమాలు చేసి ప్రేక్షకులను అలరించారు. అదే దారిలో చట్టానికి కళ్లులేవు, న్యాయం కావాలి, ఇంట్లో రామయ్య వీధిలో కృష్ణయ్య, అభిలాష, మంచు పల్లకి సినిమాలతో ప్రేక్షకులకు మరింత దగ్గరయ్యారు చిరంజీవి. ఐతే చిరంజీవి కెరీర్ ని మలుపు తిప్పిన సినిమా ఖైదీ. 1983లో వచ్చిన ఆ సినిమా ఆయన్ను సూపర్ క్రేజ్ తెచ్చింది. చిరంజీవికి తిరుగులేని క్రేజ్.. ఖైదీ సినిమా తెలుగు సినిమాల్లో కొత్త రికార్డులు సృష్టించింది. ఆ సినిమాతో మెగాస్టార్ చిరంజీవికి తిరుగులేని క్రేజ్ వచ్చింది. చిరంజీవి సినిమాల్లో డ్యాన్సులు స్పెషల్ ఎట్రాక్షన్. ఆయన కొత్త కొత్త స్టెప్పులు ఇంట్రడ్యూస్ చేశారు. అలా స్టెప్పులేస్తూ, యాక్షన్ సినిమాలు చేస్తూ బ్లాక్ బస్టర్ హిట్లు కొట్టారు చిరంజీవి. ప్రాణం ఖరీదు, పునాది రాళ్లు నుంచి భోళా శంకర్ వరకు చిరంజీవి 155 సినిమాల ప్రస్థానం గురించి ఎంత చెప్పినా తక్కువే. చిరంజీవి కేవలం రీల్ హీరో మాత్రమే కాదు రియల్ హీరో కూడా.. ఆపద సమయాల్లో అభిమానులకు అండగా ఉంటారు చిరంజీవి. చిరంజీవి బ్లడ్ అండ్ ఐ బ్యాంక్ ద్వారా ఎంతోమందికి జీవితాన్ని అందిస్తున్నారు.




# మెగా విశ్వంభర: 70లో నెవ్వర్ బిఫోర్ స్టైల్



టాలీవుడ్ మెగాస్టార్ చిరంజీవి వయసు పెరుగుతున్నా క్రేజ్ అస్సలు తగ్గడం లేదు. ఇకపోతే ఆయన కొత్త సినిమాలు ఒక్కోటి అప్‌డేట్ ఇస్తున్న కొద్దీ హైప్ రెట్టింపు అవుతుంది. ప్రస్తుతం మెగాస్టార్ వరుస ప్రాజెక్టులలో బిజీగా ఉన్నారు. అనిల్ రావిపూడి దర్శకత్వంలో ఓ ఎంటర్‌టైనర్, బాబీతో మరో మాస్ ప్రాజెక్ట్, అలాగే విశ్వంభర అనే సోషియో ఫాంటసీ అడ్వెంచర్ ఇప్పటికే లైన్‌లో ఉన్నాయి. ఈ సినిమాలు అన్ని విభిన్న జానర్స్‌లో ఉండటంతో ఫ్యాన్స్‌కి ఫుల్ ట్రీట్ దక్కనుంది. 'బింబిసార' ఫేమ్ వశిష్ట మల్లిడి దర్శకత్వంలో వస్తున్న విశ్వంభర, ఇప్పటికే టాలీవుడ్‌లోనే కాకుండా ఇండియన్ సినిమా స్థాయిలోనూ పెద్ద అంచనాలు క్రియేట్ చేసింది. యూవీ క్రియేషన్స్ నిర్మిస్తున్న ఈ భారీ ప్రాజెక్ట్ ఫ్యాంటసీ, విజువల్ ఎఫెక్ట్స్‌తో అద్భుతమైన అనుభూతిని అందిస్తుందని మేకర్స్ చెబుతున్నారు.కీరవాణి సంగీతం, భారీ తారాగణం ఈ సినిమాపై అంచనాలను మరింత పెంచాయి. చిరంజీవి 70వ బర్త్‌డే సందర్భంగా మేకర్స్ ఓ కొత్త పోస్టర్ రిలీజ్ చేశారు. అందులో చిరంజీవి తన స్టైల్‌కు సిగ్నేచర్ లాంటి డ్యాన్స్ పోజ్‌తో కనిపించడం ఫ్యాన్స్‌ను తెగ ఆకట్టుకుంది. ఫుల్ ఎనర్జీతో, చార్మింగ్‌గా ఉన్న ఈ లుక్ సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. ఇప్పటికే రిలీజ్ చేసిన గ్లింప్స్‌తో పాటు ఈ పోస్టర్ కూడా సినిమాపై అంచనాలను మరింత రెట్టింపు చేసింది. ఇక ఫ్యాన్స్ ట్రెండింగ్ హ్యాష్‌ట్యాగ్స్‌తో విశ్వంభర పోస్టర్‌ను విస్తృతంగా షేర్ చేస్తున్నారు. ఇది మాత్రం మెగా మాస్ బియాండ్ యూనివర్స్ అంటూ కామెంట్స్ చేస్తున్నారు. చిరంజీవి వయసుతో సంబంధం లేకుండా ఇంత స్టైల్‌గా, యంగ్ లుక్‌లో కనిపించడం నెటిజన్లను ఆశ్చర్యపరుస్తోంది. విశ్వంభర సినిమా రిలీజ్ కోసం మేకర్స్ ఇప్పటికే క్లారిటీ ఇచ్చారు.

EDITOR , PUBLISHER, & OWNER : K.SRINIVASULU, PRINTED UTTEJITHA PRINTERS, 46 801/U2, BUDHAWARAPETA, KURNOOL- 518 002. A.P.
PUBLISHED FROM H.NO. 91/4-31-3-1B BALAJI NAGAR, KURNOOL. E-MAIL : VOICEKANDANAVOLU@GMAIL.COM, 518006, A.P. REG : APTEL/RNI/2019/77460